
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 04, ఫిబ్రవరి 2026 16 పేజీలు



బీబీనగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: దేశంలోనే బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిని నెంబర్ వన్ ఆస్పత్రిగా, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళవారం ఆయన సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.

# కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా..

# ఎయిమ్స్

2 లో..




- 86శాతం పనులు పూర్తి
- 2026 లోపు ప్రధానమంత్రి చే ప్రారంభం
- దేశంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా ఎయిమ్స్
- ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలు అందుబాటులో

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో ఉన్నటువంటి ప్రజలకు సేవలు అందించేందుకు బీబీనగర్ లో రూ.1,110 కోట్ల వ్యయంతో 201 ఎకరంలో 750 పడగలతో అన్ని రకాల అత్యాధునిక వైద్య పరికరాలతో సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ ఆసుపత్రిని నెలకొల్పినట్లు తెలిపారు. ఓల్డ్ బిల్డింగ్ ఉండడం వల్ల పనులు సకాలంలో పూర్తికాలేకపోయాయని, దేశంలో గ్రీన్ఫీల్డ్ ఎయిమ్స్‌లో



2 లో..

# నామినేషన్ల ఉపసంహరణ

- అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు
- హుజూర్నగర్ లో 8 వార్డుల్లో జనసేన అభ్యర్థుల పోటీ
- కోదాడలో మూడు వార్డులు ఏకగ్రీవం
- పార్టీల అభ్యర్థులకు బి ఫామ్ లు అందజేత
- నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో 303 వార్డులు
- నేటి నుండి ముమ్మరం కానున్న ప్రచారం

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని మున్సిపాలిటీలలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. రాత్రి వరకు ఉపసంహరణ కొనసాగింది. మూడు గంటల లోపు నామినేషన్ల స్వీకరణ కేంద్రాల లోపలికి వెళ్లిన అభ్యర్థులు అక్కడే ఉండి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఎన్నికల అధికారులు వెంటనే పార్టీ గుర్తులను, స్వతంత్ర అభ్యర్థులకు ఇతర గుర్తులను కేటాయించారు. ఎన్నికల సంఘం స్వతంత్ర అభ్యర్థులకు 75 రకాల గుర్తులను గుర్తిస్తూ నిర్ణయించడంతో అధికా రులు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం గుర్తులు కేటాయించారు. నల్లగొండ జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో162 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డులలో



ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2 లో..

# నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

- నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం
- నా చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తా
- నల్లగొండను.. హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతా..
- 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి అధిక నిధులు తెస్తా..
- ప్రతి పక్షాల మాయమాటలు నమ్మకండి..
- వారికి ఓటు వేస్తే వృధానే

నల్గొండ, ప్రభాతవార్త ఫిబ్రవరి 03

- ప్రధాన పార్టీలకు తప్పని తిరుగుబాటు బెడద
- వలస నేతల ఆయారాంతోనే తలనొప్పిగా మారిందంటున్న పాత నేతలు
- చిత్రావిచిత్ర పొత్తులు
- యాదగిరిగుట్ట, ఆలేరు, భువనగిరి మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్‌తో వామపక్షాలు
- మోత్కూర్‌లో బిఆర్ఎస్‌తో సిపిఎం, కాంగ్రెస్‌తో సిపిఐ
- రసవత్తరంగా మారుతున్న మున్సిపల్ ఎన్నికలు

# ఢీ అంటే ఢీ

## కాంగ్రెస్‌తో సై అంటున్న బిఆర్ఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:
జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ఢీ అంటే ఢీ అన్నట్టుగా రోజుకో కొత్త రాజకీయ




2వ పేజీలో..

## కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఎయిమ్స్

### మొదటి పేజీ తరువాయి..

ఉన్నప్పటికిని ఇక్కడ మాత్రమే బ్రౌన్ ఫీల్డ్ ఎయిమ్స్ నిర్మాణం జరుగుతుండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణ పనులు ఇప్పటివరకు రూ.831 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, 86!! పూర్తయినట్లు వివరించారు. మిగతా 14 శాతం పనులు పూర్తి చేసి 2026 చివరి వరకు ప్రధానమంత్రి మోడీ చే పూర్తిస్థాయి సేవలందించే ఆసుపత్రిగా ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఆసుపత్రికి 1800 నుంచి 2000 మంది ఓపి పేషెంట్స్ వస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 250 పడగలతో సేవలందిస్తున్నట్లు, జనవరి ఒకటి నుండి అత్యవసర సేవలు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. రోగుల అటెండర్స్ కోసం అమృత నివాసం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య సేవలు కూడా ఎయిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తాయని చెప్పారు. కొన్ని టెక్నికల్ సమస్యలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఎంఎంటీఎస్ పూర్తి అయితే పేషెంట్లకు సౌకర్యంగా ఉంటుందని, బీబీనగర్ లో లోకల్ రైలు ఆపే విధంగా చర్యలు తీసుకుంటామని, ఎయిమ్స్ సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, 450 కోట్లతో ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్ట్ రాబోతుందని అది పూర్తయితే ఎయిమ్స్ సమీపంలో ఎంఎంటీఎస్ స్టాప్ కూడా ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు ఉన్న భవనాలను రీ మోడలింగ్ చేసుకుంటూ అధునాతనమైన అన్ని వసతులతో కూడిన 24 బహుళ అంతస్తుల గల భవనాలను నిర్మించుకుంటున్నామని, ఇప్పటికే ఎయిమ్స్ లో వెయ్యికి పైగా సిబ్బంది నియామకం జరిగిందని తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు 15 లక్షల మంది పైగా రోగులు ఇక్కడ సేవలను పొందారని తెలిపారు. ఎయిమ్స్ లో 880 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని రెండు బ్యాచులకు సంబంధించి విద్యార్థులు తమ విద్య కోర్సులు పూర్తి చేసి పట్టాలు కూడా పొందారని తెలిపారు. ఈ ఎయిమ్స్ ఆసుపత్రి తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని ప్రజలకు ఉపయోగపడు తుందని, ఇప్పటికే ఉన్న ఓఆర్ కాకుండా రీజినల్ రింగ్ రోడ్డు కూడా పూర్తయితే రెండిటికి మధ్య ఉన్న ఎయిమ్స్ ఆస్పత్రి మరింత గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం పొందడంతో పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాదులో ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్నాయని రూరల్ జిల్లా ప్రజానీకానికి, హైదరాబాద్ నగరంతో సహా అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రి ప్లానింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సంవత్సరం చివరిలోగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ప్రారంభించుకోవాలని ఆ దిశగా కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఏం కు సంబంధించిన స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అంతకుముందు ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు ఎమర్జెన్సీ బ్లాక్ ను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత అగర్వాల్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్, రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, ఓబీసీ జిల్లా కార్యదర్శి పసలాది రామచందర్, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బాల్య నాయక్, కొలను లక్ష్మారెడ్డి, పొట్ట నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ఉపసంహరణ

### మొదటి పేజీ తరువాయి..

నామినేషన్ల ఉపసంహరణ పూర్తయింది. హుజూర్నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులలో 111 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 8 వార్డులలో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీలో నిలిచారు. దేవరకొండ మున్సిపాలిటీలో 75 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 54 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులకు 56 మంది బరిలో నిలిచారు.కోదాడ మున్సిపాలిటీలో 11వ వార్డు లో దేవరపల్లి మల్లేశ్వరి, 21వ వార్డులో కే జ్యోతి, 31 వ వార్డులో ఎర్నేని కుసుమకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సదరు మూడు వార్డులలో నామినేషన్లు వేసిన వారు ఉపసంహరించుకోవడంతో వారి ఎన్నిక ఏకగ్రీవమైంది. నల్లగొండ జిల్లాలో ని పలు మున్సిపాలిటీలలో పలు పలు వార్డుల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో 48 వార్డులలో 221 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో 36 మంది పోటీలో నిలిచారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులకు 264 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, వామపక్షాలు సిపిఎం, సిపిఐ, ఇతర పార్టీల జిల్లా అధ్యక్షులు పోటీలో నిలిచిన అభ్యర్థులకు బి ఫారం అందజేశారు. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా పోటీలో నిలిచిన వారందరికీ బీఫారం లు అందజేయగా వెంటనే ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఇక నేటి నుండి ప్రచారం ముమ్మరం కానుంది. వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచార రథాలను సిద్ధం చేసుకున్నారు. ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు వేయాలని అభ్యర్థించనున్నారు. గుర్తులు కేటాయించడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఫ్లెక్సీలు, డోర్ పోస్టర్లు, ఎన్నికల ప్రచార సామాగ్రి తయారు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల ప్రచార వాహనాల కు అనుమతి తీసుకుంటున్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

## ఢీ అంటే ఢీ

### మొదటి పేజీ తరువాయి..

సమీకరణాలతో రసవత్తరంగా మారుతున్నాయి. బహిరంగంగా కాంగ్రెస్-బిఆర్ఎస్ మధ్య పోరు కొనసాగుతుండగా, లోపల మాత్రం అవ సరాల నిమిత్తం అనూహ్య పొత్తులు, అంతర్గత అసంతృప్తులు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌తో సై అంటున్న బిఆర్ఎస్ రాజకీయ వ్యూహాలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. టిక్కెట్ల కేటాయింపులో చోటుచేసుకున్న అసమానతలతో ప్రధాన పార్టీలకు తిరుగుబాటు బెడద తప్పని పరిస్థితి ఏర్పడింది. టిక్కెట్లు దక్కని ఆశావాహులు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో పాటు, కొందరు ప్రత్యర్థి పార్టీలకు మద్దతుగా నిలవడం రాజకీయ సమీకరణాలను తారుమారు చేస్తోంది. ఈ తిరుగుబాటు అభ్యర్థులే ఇప్పుడు ప్రధాన పార్టీలకు చుక్కలు చూపిస్తున్న పరిస్థితి నెలకొంది.ఇక వలస నేతల 'ఆయారాం' రాజకీయాలు పాత నేతలకు తీవ్ర అసహనానికి కారణమవుతున్నాయి. ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసినవారిని పక్కనపెట్టి, కొత్తగా వచ్చినవారికి ప్రాధాన్యం ఇవ్వడమే ఇప్పుడు పార్టీలకు తలనొప్పిగా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.ఈ ఎన్నికల ప్రత్యేక ఆకర్షణగా చిత్రవిచిత్ర పొత్తులు నిలుస్తున్నాయి.యాదగిరిగుట్ట, ఆలేరు, భువనగిరి మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్‌తో వామపక్షాలు కలిసి పోటీ చేస్తుండగా, మోత్కూర్‌లో బిఆర్ఎస్‌తో సిపిఎం, కాంగ్రెస్‌తో సిపిఐ చేతులు కలపడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.స్థానిక సమీకరణాలు, వ్యక్తిగత బలం కీలకంగా మారడ ంతో గెలవాలంటే చెమటోడ్చాల్సిందే అన్న వాతా వర ణం అన్ని పార్టీల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తం గా ఈసారి మున్సిపల్ ఎన్నికలు జిల్లా రాజకీ యాలను ఊపేస్తూ అత్యంత రసవత్తరంగా మారాయి.

#### ప్రధాన పార్టీలకు తప్పని తిరుగుబాటు బెడద...

టిక్కెట్ల కేటాయింపులో చోటుచేసుకున్న అసంతృప్తి ఇప్పుడు ప్రధాన పార్టీలకు పెద్ద సవాల్‌గా మారింది. టిక్కెట్లు దక్కని ఆశావాహులు స్వతంత్రులుగా రంగంలోకి దిగడం, కొందరు బహిరంగంగా పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించడం రాజకీయ వేడిని పెంచుతోంది.ఈ తిరుగుబాటు అభ్యర్థులే ఇప్పుడు అధికార, ప్రతిపక్ష పార్టీలిద్దరికీ చుక్కలు చూపిస్తున్న పరిస్థితి నెలకొంది.వలస నేతల 'ఆయారాం' రాజకీయాలు.. పాత నేతల్లో అసహనం..ఇటీవలి కాలంలో పార్టీలు మారిన వలస నేతలకు టిక్కెట్లు ఇవ్వడం పాత నేతలకు తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసినవారికి విలువ లేకుండా పోయిందన్న అసంతృప్తి బహిరంగంగానే వినిపిస్తోంది.ఈ వలస నేతల రాజకీయాలే ఇప్పుడు పార్టీలకు తలనొప్పిగా మారాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

#### గెలవాలంటే చెమటోడ్చాల్సిందే...

గత ఎన్నికల మాదిరిగా ఈసారి సులభమైన విజయం ఏ పార్టీకి దక్కే పరిస్థితి కనిపించడం లేదు. వార్డు స్థాయిలో వ్యక్తిగత ప్రభావం, స్థానిక సమీకరణాలే ఫలితాలను నిర్ణయించే స్థితి నెలకొంది.పార్టీ బలంతో పాటు అభ్యర్థి బలం కూడా కీలకంగా మారడంతో, గెలవాలంటే చెమటోడ్చాల్సిందే అన్న భావన పార్టీల్లో స్పష్టంగా కనిపిస్తోంది.చిత్రావిచిత్ర పొత్తులు..

#### ఓటర్లలో అయోమయం...

యాదగిరిగుట్ట, ఆలేరు, భువనగిరి మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్‌తో వామపక్షాలు (సిపిఐ, సిపిఎం) కలిసి పోటీ చేయడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.మోత్కూర్ మున్సిపాలిటీలోబిఆర్ఎస్‌తో సిపిఎం,కాంగ్రెస్‌తో సిపిఐ చేతులు కలపడం ఓటర్లలో గందరగోళానికి దారి తీస్తోంది.ఈ పొత్తులు క్యాడర్ స్థాయిలోనూ చర్చనీయాంశంగా మారాయి.

#### రసవత్తరంగా మారుతున్న మున్సిపల్ సమరం...

తిరుగుబాట్లు, వలస నేతల ప్రభావం, అనూహ్య పొత్తులు, స్థానిక రాజకీయాలు ఈ నాలుగు అంశాలు కలిసి ఈసారి మున్సిపల్ ఎన్నికలను అత్యంత రసవత్తరంగా మార్చాయి. ఫలితాలు ఎవరి ఖాతాలో పడతాయన్నది పోలింగ్ రోజు వరకు ఉత్కంఠగా మారనుంది.



## నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

**నల్గొండ, ప్రభాతవార్త ఫిబ్రవరి 03**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు. మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. మొదట చర్లపల్లి 15వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు, మర్రిగూడ 14 డివిజన్ అభ్యర్థి బొజ్జ శంకరయ్యకు మద్దతుగా చర్లపల్లి బొడ్రాయి చౌరస్తా వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మామిడి కార్తిక్, 27వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్, 28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ), 30వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్ తరుపున విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్చితే జరిగే లబ్ధి,కార్పొరేటర్లు, కొత్త మేయర్ వస్తే జరిగే అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు.."5 సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం అన్నారు. నల్లగొండ నే నా ఇల్లు...నల్లగొండ నే నా ప్రాణం...నల్లగొండ నే నా కుటుంబం..నల్లగొండ నే నా జీవితమని, పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం" అని మంత్రి పేర్కొన్నారు.పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకొననీ, ప్రతి విద్యార్థిలో తన కొడుకును చూసుకుంటా. వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తానని చెప్పారు. అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించానని, పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన విద్యను అందించే మోడల్ స్కూల్స్ గా మారుస్తానని తెలిపారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని, నల్లగొండను హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు..48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని, అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని, 10 ఏళ్ల అధికారంలో ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ..పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారికి ఓటు వేస్తే వృధానే అవుతుందని, నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల చదువుకు, వైద్యానికి, ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం చేయమని నా దృష్టికి తెచ్చే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కార్పొరేటర్లును గెలిపిస్తే..5 ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటానని మంత్రి భరోసానిచ్చారు.తాను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ, అన్ని వర్గాల ప్రజలు తన వాళ్లే అని మంత్రి పునరుద్ఘాటించారు. కులం, మతం బేధం లేకుండా అభివృద్ధే లక్ష్యంగా సాగుదామని, అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రాంరెడ్డి, 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మామిడి కార్తిక్, 27 డివిజన్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్, 28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్, 30 వ డివిజన్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

**4 నిందితుల లో ఇద్దరు మైనర్లు**

**7లక్షల విలువైన 8 ద్విచక్ర వాహనాలు 4సెల్ ఫోన్‌లు స్వాదీనం**

**అడిషనల్ ఎస్పీ రమేష్**






**నల్లగొండ ప్రభాతవార్త ప్రతినిధి, ఫిబ్రవరి3, :** జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న యువకులను పోలీసులు పట్టుకున్నారు. నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం ఏపీ స్టేట్ లోని కడప జిల్లా కు చెందిన పల్లెం నరసయ్య గతేడాది డిసెంబర్ 30 న తన ద్వి చక్ర వాహనం పై హైదరాబాదు నుంచి విజయవాడకు వెళుతూ మార్గమధ్యంలో నిద్ర రావటంతో కేతేపల్లి గ్రామంలోని సాయి కృష్ణ హోటల్ ఆవరణలో బైక్ పార్కు చేసి అక్కడే నిద్రపోయాడు. కొద్ది సేపటి తరువాత నిద్ర లేచి చూడగా తన టూ వీలర్ కనబడలేదు. దీంతో నరసయ్య కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాదితుడు పిర్యాదు తో నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంబించారు.మంగళవారం ఉదయం కొర్లపహాడ్ క్రాస్ రోడ్ సమీపంలో కేతేపల్లి ఎస్ఐ తన సిబ్బంది తో తనిఖీ లు చేస్తున్నారు.ఈ క్రమంలో విజయవాడ వైపు వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు పై నలుగురు వ్యక్తులు వస్తూ పోలీసుల ను చూడగానే పారిపోయే ప్రయత్నం చేసారు. అలర్ట్ అయిన పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించి నట్లు చెప్పారు . అక్కడ పోలీసుల విచారణలో చండూరు గ్రామానికి చెందిన పగిళ్ల శివ కుమార్ తో పాటు గతంలో ఓ నేరం లో చర్లపల్లి జైలు లో పరిచయమయిన రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ లోని భవానీ కాలనీ కి చెందిన కెమెరా మెన్ అలుగలు వంశీ తో పాటు నల్లగొండ పట్టణంలోని ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న మరో ఇద్దరు మైనర్లు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కేతేపల్లి, నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ, చౌటుప్పల్ హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 8 మోటార్ సైకిళ్ళు చోరీ చేసినట్లు అంగీకరించారని తెలిపారు . దీంతో వారివద్దనుంచి 7 లక్షల విలువైన 8 ద్విచక్ర వాహనాలు 4 సెల్ ఫోన్ లు స్వాదీనం చేసుకుని రిమాండుకు కి తరలించినట్లు వివరించారు . నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణ లో వరుస గా జరుతున్న వాహనాల దొంగతనాల కేసును విజయవంతంగా చేదించిన శాలిగౌరారం సి ఐ కొండల్ రెడ్డి, సిసిఎస్ సి.ఐ జితేందర్ రెడ్డి,ఎస్ ఐ విజయ్ కుమార్, కేతేపల్లి ఎస్ ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధనగిరి, వాహీద్, పుష్ప గిరి సిబ్బందిని అడిషనల్ ఎస్పీ రమేష్ అభినందించారు .

# లిఫ్ట్ ఇచ్చిన డ్రైవర్‌పై కత్తితో దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తి

**చిట్యాల నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ఘటన**

**చికిత్స పొందుతున్న డ్రైవర్.. పరిస్థితి విషమం**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌ను గుర్తుతెలియని వ్యక్తి లిఫ్ట్ అడిగి అదే డ్రైవర్‌పై కత్తితో దాడికి పాల్పడిన ఘటన నల్గొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 65పై సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ పట్టణంలోని అబ్బాసియా కాలనీకి చెందిన షేక్ ఇమ్రాన్ అలీ హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం రాత్రి తన క్యాబ్ యజమానిని నల్గొండలో వదిలి తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో నార్కట్‌పల్లి శివారులోని ఓ హోటల్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి అర్ధరాత్రి సమయంలో లిఫ్ట్ అడగడంతో ఇమ్రాన్ అలీ అతడిని కారులో ఎక్కించుకున్నాడు. కారులో ఎక్కించుకున్న పది నిమిషాల్లోనే చిట్యాల వద్దకు చేరుకోగానే పక్కనే కూర్చున్న ఆవ్యక్తి తనతో పాటుగా వెంట తెచ్చుకున్న కత్తితో డ్రైవర్ ఇమ్రాన్ అలీపై ఒక్కసారిగా దాడి చేసి, అతడి వద్ద ఉన్న చరవాణిని లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఇమ్రాన్ అలీ అప్పటికే తనకు తాను కాపాడుకుంటూ కారు ఆపి గట్టిగా అరవడంతో ఆవ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. అటు వైపు నుంచి వెళ్తున్న స్థానికులు, ప్రయాణికులు గమనించి పోలీసులకు సమాచారం అందించి, అపస్మారక స్థితిలో పడి ఉన్న డ్రైవర్ ఇమ్రాన్ అలీని అంబులెన్సులో చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈదాడిలో కడుపు భాగంలో రెండు చోట్ల కత్తిపోట్లు తగిలి ఇమ్రాన్ తీవ్రంగా గాయపడటంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా అనుమానం ఉన్నట్లు బాధితుడు ఇమ్రాన్ అలీ పోలీసులకు తెలిపారు. ఇమ్రాన్ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

# ఘనంగా వార్డు సభ్యుడు మధు జన్మదిన వేడుకలు

**సర్పంచ్ ఆలోచన.. వార్డు సభ్యుడి జన్మదినంతో కార్యరూపం**

**ఇకపై గ్రామంలో ఎవరి పుట్టినరోజైనా హెల్మెట్, మొక్కను అందజేస్తామని వెల్లడి**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** పుట్టినరోజు వేడుకలను కేవలం కేకులు, ఆడంబరాలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంగా మార్చాలన్న చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఆలోచన వార్డు సభ్యుడు దేశపాక మధు జన్మదినంతో కార్యరూపం దాల్చింది. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఏడో వార్డు సభ్యుడు దేశపాక మధు పుట్టినరోజు వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ పలువురు వార్డు సభ్యులతో కలిసి హాజరై మధును శాలువాతో ఘనంగా సన్మానించి, పూల మొక్కతో పాటు హెల్మెట్‌ను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక మొక్కను నాటి హరిత పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ అనేది ప్రాణాలను కాపాడే కీలక రక్షణ కవచమని, నాణ్యమైన హెల్మెట్లను బహుమతిగా ఇవ్వడం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఇకపై గ్రామంలో ఎవరి పుట్టినరోజు వచ్చినా వారికి హెల్మెట్, మొక్కను అందజేసే నూతన సంప్రదాయాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని తెలిపారు. ఈ విధానం పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ప్రమాదాల నుంచి ప్రాణాలను రక్షించే దిశగా సమాజంలో మంచి మార్పుకు దారితీస్తుందని పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మణ్, ఈరమళ్ల దయాకర్, పెరిక నాగరాజు, నాయకులు వలిగొండ సత్యనారాయణ, బెల్లంకొండ రఘు, పల్లపు ప్రశాంత్, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, ఏర్పుల కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### జాతరకు వెళ్లి వస్తూ...తిరిగిరాని లోకాలకు...

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్**



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 03** వనదేవతలను దర్శించుకుని తిరిగి వస్తూ ఉన్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదం కారణంగా తిరిగిరాని లోకాలకు చేరిన సంఘటన నార్కట్పల్లిలో తీవ్ర విషాదాన్ని నింపింది. మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుల్లా క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.నార్కెట్ పల్లి మండలానికి చెందిన బోడ శేఖర్, బుర్ర శివ, అనిల్, యామనగంటి వెంకన్న, జిల్లా ప్రవీణ్ ఆదివారం మేడారం జాతరకు వెళ్లారు. వారి ప్రయాణిస్తున్న గూడ్స్ ట్రాలీ ఆగి ఉన్న ఉన్న టిప్పర్ను వెనుక నుండి ఢీకొట్టడంతో ట్రాలీ డ్రైవర్ పక్కన కూర్చున్న బోడ శేఖర్(28) అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ సహా మిగత వారికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నార్కెట్పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి పోలీసు అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడు బోడ శేఖర్ కుటుంబానికి, క్షతగాత్రులకు తన వంతు సహాయం అందజేస్తానని ఆయన అన్నారు. వనదేవతల ఆశీస్సులతో వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని కోరుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు దోహదం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని సర్పంచుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు.




గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులు పెడదారి పట్టకుండా, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు దోహదం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి గౌతమ్ రెడ్డి, ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, నీలకంఠ లింగస్వామి, సాగర్ల నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**నడిగూడెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ మండల కేంద్రం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల , కళాశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఏ ఎస్ ఐ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దన్నారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేవేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, "ఫ్రాడ్ కా పుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ విజయశ్రీ, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ నరేష్, శ్రీను, కళ్యాణ్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ,సత్యం, విద్యార్థినిలు కళాశాల, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం మొండి వైఖరి పై పోరుబాట



**మునగాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కార్మిక సంఘాల ముఖ్య నాయకులు మునగాల మండల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సోమపంగు జానయ్య లు డాక్టర్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను చారిత్రాత్మక విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పరిశ్రమల సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసనను గళం వినిపించాలని నాయకులు కోరారు. కేంద్ర ప్రభుత్వ ధోరణిపై తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు కొమ్ముకాసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం వల్ల భవిష్యత్తులో కార్మిక భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక అంశాలను కూడా విస్మరించి, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా చట్టాలను సవరిస్తున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యం లో కార్మికుల ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందని, హక్కుల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భాగ్యలత, సుధారాణి, భారతి జ్యోతి మరియమ్మ నాగమణి రమణ లక్ష్మి అరుణ మేరమ్మ మయూరి అలివేలు హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట చైర్మన్ పదవి సీఎంకు కానుకగా ఇచ్చి అధిక నిధులు తెచ్చుకుందాం

**బొమ్మలరామారం( యాదగిరిగుట్ట ) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో పూర్తి 12 వార్డులను గెలిపించుకొని, చైర్మన్ పదవి ముఖ్యమంత్రి కి కానుకగా అందజేసి అత్యధిక నిధులు తెచ్చుకుందామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారంయాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీర్ల ఐలయ్య బీ-ఫారమ్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో తప్పనిసరిగా గెలుపొందుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. నామినేషన్ దశలో ఎలా ఉత్సాహంగా బీ-ఫారమ్‌లు స్వీకరించామో, అదే ఉత్సాహంతో గెలుపొందిన అనంతరం గెలుపు ధ్రువీకరణ పత్రాలను కూడా ఇదేవిధంగా స్వీకరించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నమిల సమీపంలో రెండు ట్రాన్స్ఫార్మర్ల ధ్వంసం, కాపర్ వైరు చోరీ

**రాజాపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవా**

రాజాపేట మండలం నమిల గ్రామ పరిధిలోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్ కుండీలను గుర్తి తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపరు వైరు చోరీ చేశారు. బాధిత రైతులు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. విద్యుత్తు అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.




## వృధాగా పోతున్న మేజర్ కాలువ నీరు

**నడిగూడెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని 13 బి కొమరబండ మేజర్ కాలువ నీరు ఎక్లాస్ ఖాన్ పేట సమీపంలో వృధాగా పోతుంది. నీటి సామర్థం పెరగడంతో కాల్వ కట్ట పైనుండి పొంగిపొర్లుతున్నాయి. పక్కనున్న పొలాల్లోకి, రహదారిపై నీరు ప్రవహిస్తుంది. కల్వర్టు గూనలు తీసివేసి కల్వర్టు నిర్మించాలని పలువురు రైతులు కోరుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు డిజిటల్ బోధన



**నడిగూడెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

మండలం లోని సిరిపురం ప్రాథమిక పాఠశాల2 నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన జంపాల నిర్మల స్మార్ట్ టీవీ బహుకరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పాఠశాలలో డిజిటల్ విద్యాబోధన ప్రారంభించారు.ప్రధానోపాధ్యాయులు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిజిటల్ విద్యా బోధన ద్వారా విద్యార్థులు క్లిష్టమైన అంశాలను కూడా సులభంగా అర్థం చేసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే దాత జంపాల నిర్మల తో పాటు, పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు,మాజీ సర్పంచ్ పసుపులేటి జనార్ధన్,గ్రామ పెద్దలు,యువకులు, తల్లిదండ్రులు,తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సుజాత, వి.జ్యోతి, వై.వెంకన్న, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



**మునగాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

:మునగాల మండల కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు. స్థానిక వాసవి భవనంలో సూర్యపేట ఆర్వి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్థోపెటిక్ వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాము గ్రామంలో వైద్య క్యాంపు నిర్వహించాలి అని తెలుపగానే వచ్చి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ముందుకు రావడం పట్ల అభినందనలు తెలిపారు. అమ్మమ్మ ఊరైన మునగాల ప్రజలకు ఫీజు లేకుండా వైద్య సేవలు అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 130 మంది ఎముకల సంబంధించి దీర్ఘకాలిక స్వల్పకాలిక ఇబ్బందులు పడుతున్న వారు సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్ బెల్లంకొండ భరత్ గౌడ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్వి హాస్పిటల్ డైరెక్టర్ బెల్లంకొండ రామ్మూర్తి , ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డ్ మెంబర్లు సుధీర్, వల్లోజు వసంతకుమార్, గండు కోకిల అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు వంగవీటి గురుమూర్తి, అమరగాని కార్తీక్ గౌడ్, రాధాకృష్ణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠకు తెర బరిలో నిలిచిన అభ్యర్థులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:**

హాలియా మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థులకు చివరి రోజు మంగళవారం ఆయా పార్టీలు బీఫాములను అందజేయడంతో అభ్యర్థుల ఉత్కంఠకు తెరపడింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఫాములను ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అభ్యర్థులకు బీఫాంలోను అందజేశారు. పదో వార్డు నుంచి పిల్లి చంద్రకళ ఆంజనేయులు నామినేషన్ ఒక్కటి మాత్రమే ఉండడంతో వారు ఎన్నిక లాంఛనమై మున్సిపాలిటీలో కాంగ్రెస్ బోని కొట్టింది. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి, బిజెపి అభ్యర్థులకు సీనియర్ నాయకులు కంకణాల నివేదితారెడ్డి బీఫాములను అందజేశారు. కాంగ్రెస్ నుంచి ఒకటో వార్డు గౌని రాజ రమేష్ యాదవ్, 2వ రెండో వార్డు నకరికంటి అన్నపూర్ణ, 3వ వార్డు కుందూరు వెంకటరెడ్డి, 4వ వార్డు మంద విజయలక్ష్మి ్మ, 5వ వార్డు చిట్టిపోలు శ్రీదేవి, 5వ వార్డు బొంగరాల యేసు రాజు, 7వ వార్డు చింతల చంద్రారెడ్డి, 8వ వార్డు గౌహర్ జబీన్ మజాహర్, 9వ చెరుపల్లి ముత్యాలు, 11 వార్డు దీపావత్ ప్రసాద్ నాయక్, 12వ వార్డు ఎడవల్లి మేరీలకు అందజేశారు. బిఆర్ఎస్ నుంచి: ఒకటో వార్డు



మేలోజు శ్రీనివాస్ చారి, రెండో వార్డు కారంపూడి కవిత, మూడో వార్డు వర్ర వెంకటరెడ్డి, నాలుగో వార్డు కడమంచి ప్రమీల, ఐదవ వార్డు కామరెడ్డి జయమ్మ, ఆరో వార్డు అనేపాక శ్రీనివాస్, ఏడవ వార్డు చిట్టిపోల్ శ్రీనివాస్, 8వ వార్డు పిల్లి గోవిందమ్మ, తొమ్మిదవ వార్డ్ నల్గొండ సుధాకర్, 11వ వార్డు దేపావత్ కృష్ణ నాయక్, 12వ వార్డు పెరుమాల పెద్దమ్మలకు అందజేశారు. బిజెపి నుంచి: ఒకటో వార్డు బైరు యాదగిరి, రెండో వార్డు పిట్టల పార్వతమ్మ , మూడో వార్డు చిట్టిమల్ల శీను, నాలుగో వార్డు గీత , 5 వార్డు గవ్వ స్వాతి, ఆరో వార్డు ఎడవల్లి ప్రవీణ్, ఏడవ వార్డు బొడ్డుపల్లి సైదులు, 8 వ వార్డు చెన్ను మంగమ్మ 9వ వార్డు రాంబాబులకు అందజేశారు.

## వార్డుపై గులాబీ జెండా ఎగరవేస్తాం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో గులాబీ జెండాను ఎగురవేస్తామని బీ ఆర్ఎస్ అభ్యర్థి వల్లంపట్ల వినోద్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డు సుందర్ నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల విశ్వాసాన్ని



గెలుచుకుంటామని చెప్పారు. వార్డు ప్రజలకు తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మల్లేష్,గుంజ కొండలు, రాంబాబు, పెద్ద కొండల్, చాంద్, అరుణ్,బండి సైదులు, నాగరాజు, పందిరి అరుణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై కక్షసాధన బడ్జెట్-2026: డాక్టర్ రేఖ మండిపాటు

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 03 (ప్రభాత వార్త)**

: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2026 తెలంగాణకు భారీ నిరాశను మిగిల్చిందని, ఇది పూర్తిగా రాష్ట్రాన్ని పక్కన పెట్టిన వివక్షా బడ్జెట్ అని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖ బోయలపల్లి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కోరిన ఒకటి పాయింట్ ఐదు లక్షల కోట్ల నిధులను కేంద్రం తిరస్కరించడం రాజకీయ కక్షసాధనకే నిదర్శనమని ఆమె మండిపడ్డారు. తెలంగాణను ట్యాక్స్ల కోసం మాత్రమే ఉపయోగించుకుని, అభివృద్ధి విషయంలో వరుసగా నిరక్ష ్యర్ల చేయడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటైందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా ళిళిళి-రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మూసీ రివర్‌ఫ్రంట్, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు, వరంగల్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్, గోదావరి-మూసీ లింక్, డ్రై పోర్ట్, బందర్



హైవే, కొత్త రైల్వే లైన్లు, పాల్వంచ్ - ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు, శిలీతి్ర హౌసింగ్, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి కీలక ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం కేంద్రం తెలంగాణ భవిష్యత్ పట్ల పూర్తిగా నిర్లిప్తంగా ఉందని డాక్టర్ రేఖ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ‘ఇది బడ్జెట్ కాదు.. తెలంగాణపై విధించిన శిక్ష” అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్రానికి రాజ్యాంగబద్ధమైన హక్కులను భిక్షల్లా చూపడం బీజేపీ ప్రభుత్వ దద్దమ్మ ధోరణి అని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఈ ద్రోహాన్ని ఎప్పటికీ మర్చిపోరని, కేంద్రానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రాష్ట్ర ప్రాజెక్టులకు వెంటనే స్పెషల్ ప్యాకేజీ ప్రకటించి నిధులు విడుదల చేయాలని ఆమె కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## ప్రలోభాలకు పాల్పడడం సరికాదు:

**మాజీ ఎమ్మెల్యే భగత్**

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:**



కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో బిఆర్ఎస్ తరఫున పోటీలో ఉన్న కడమంచి ప్రమీల ఇంటికి కాంగ్రెస్ నాయకులు వెళ్లారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భగత్ బి ఆర్ ఎస్ నాయకులు అక్కడికి వెళ్ళగా విషయం తెలుసుకున్న ఎస్ఐ సాయి ప్రశాంత్ అక్కడికి వెళ్లి ఉద్రిక్త పరిస్థితిలు దారి తీయకుండా అక్కడి నుంచి అందరిని పంపించి వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల తీర్పు కోరాలే తప్ప ప్రలోభాలకు లోను చేయడం సరికాదన్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు సాదం సంపత్ కుమార్, యడవల్లి మహేందర్‌రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి చేయూతనివ్వాలి

**ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:**



హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యంర్థులను గెలిపించుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు బాటలు వేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలోని క్యాంపు కార్యాలయంలో అభ్యర్థులకు బి ఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా పదో వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన పిల్లి చంద్రకళ ఆంజనేయులును శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఎంతోమంది పోటీపడిన సామాజిక సమీకరణాల దృష్ట్యా కొంతమందికి టికెట్లు ఇవ్వలేకపోయినా భవిష్యత్తులో కచ్చితంగా పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎడవల్లి నరేందర్‌రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, చింతల చెంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజ రమేష్ యాదవ్, పొదిల కృష్ణ, నెర్మటీ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## ఆశీర్వదించండి.. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3. ప్రభాత వార్త:.**



ఈ ప్రాంత ఆడపడుచు గా అందరికీ సుపరిచితురాలు అయిన తాను పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజాసేవే ధ్యేయంగా ఆదర్శవంతమైన సేవలు అందించేందుకు మీ ముందుకు వచ్చిన మీ ఆడపడుచు నేను నన్ను ఆదరించి ఆశీర్వదించి వార్డ్ కౌన్సిలర్ గా గెలిపించాలని 20వ వార్డు బారాస అభ్యర్థి గుడుగుంట్ల శరణ్య గణేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజల సమస్యలను గుర్తించిన తాను వాటి పరిష్కారానికై ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ వార్డులో కనీస మౌలిక వసతులు కల్పనతో పాటు మిగిలిపోయిన అసంపూర్తి పనులను వెంటనే పూర్తిచేసేందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో కెల్లా “ఆదర్శ వార్డు“గా తీర్చిదిద్దేం కు అందరి సహకారం, అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తానన్నారు. వ్యాపారవేత్తగా తన భర్త చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవే పరమావధిగా భావించి తాను వార్డు ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల వేణుగోపాల్ రావు, వేణు, అశోక్, అనంత రెడ్డి, శ్రీను, యాదగిరి,శ్రీధర్, లక్ష్మణ్, సంజయ్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తదితరులున్నారు.

## తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల బరిలో 56 మంది అభ్యర్థులు.

**తిరుమలగిరి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో నామినేషన్ దాకలు లో 106 మంది నామినేషన్ లు సమర్పించగా అన్ని పార్టీల నుండి అత్యధికంగా నామినేషన్ వేశారు. వార్డుల వారిగా అభ్యర్థుల వివరాలు:1 వ వార్డు.మూల రజిని. కాంగ్రెస్‌పనికరా లక్షి ్మ. బిఆర్ఎస్‌ధరావత్ సరిత. బిజేపి2 వ వార్డుకడెం మల్లయ్య. కాంగ్రెస్‌జక్కుల రమేష్. బిఆర్ఎస్ అంబటి మహేష్ .బిజేపి3 వ వార్డు.కందుకూరి లక్ష ్మయ్య. కాంగ్రెస్‌కారుపోతుల సోమలక్షి ్మ. బిఆర్ఎస్ వాటం బాలరాజు. బిజేపి4 వ ు పూలమ్మ. కాంగ్రెస్ బ త్తుల శకుంతలమ్మ. బిఆర్ఎస్ మేడబోయిన పద్మ. బిజెపి5 వ వార ్డ.తిరుమణి యాదగిరి. కాంగ్రెస్‌మోడెపు వీరయ్య. బిఆర్ఎస్‌మేకల శ్రీనివాస్ రెడ్డి బిజేపిశివరాత్రి ఎంకన్నఇండిపెండెంట్ తన్నీరు రాంప్రభువు ఇండిపెండెంట్ 6 వ వార్డు.కేసిడి కవిత కాంగ్రెస్‌మోడెపు శృతి బిఆర్ఎస్ ఎల్సోజు సప్న బిజెపి 7వ వార్డు.బత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్‌ఏనుగుల నాగన్న బిఆర్ఎస్ వేల్పుల రమేష్ బి జే పి8 వ వార్డు.చిలుక వెన్నెల కాంగ్రెస్‌బెల్లి యాదమ్మ బిఆర్ఎస్‌గోలి పుష్పలత రెడ్డి బిజేపి9 వ వార్డు.కన్నెబోయిన మల్లయ్య కాంగ్రెస్‌కన్నెబోయిన లింగమల్లు. బిఆర్ఎస్10 వ వార్డు. ఆంగోతు సురేందర్. కాంగ్రెస్‌భూక్యా యాకూబ్. బిఆర్ఎస్ లకావత్ కిష్ట నాయక్. బిజేపి 11 వ వార్డు.మూల ఉదయశ్రీ కాంగ్రెస్ ఎలుసోజు గోవిందమ్మ బిఆర్ఎస్ 12 వ వార్డు.పత్తి పురం సుమలత. కాంగ్రెస్ కందుకూరి గీత. బిఆర్ఎస్ బట్ట నిర్మల. బిజెపి 13 వ వార్డు.కందుకూరి శారద. కాంగ్రెస్ సంకెపల్లి జ్యోతి. బిఆర్ఎస్‌బోడ ఎలేంద్ర. బిజెపి 14 వ వార్డు.దుంపల కృష్ణారెడ్డి. కాంగ్రెస్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి బిఆర్ఎస్15 వ వార్డు.పేరాల వీరేశ్ స్వామి. కాంగ్రెస్ పత్తేపురం త్రిశూల్ బిఆర్ఎస్‌మాచర్ల కార్తీక్ బిజెపి మరియు సిపిఎం రెండు వార్డులు మూడు పదకుండులో జనసేన రెండు 5.13.వార్డులలో ఇండిపెండెంట్ లు 3.4.5.8.10.12.13 వార్డులలో పోటీలో నిలిచారు. అని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో 36 మంది అభ్యర్థులు

**చండూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరుపున పోటీ చేయనున్న అభ్యర్థులు ఖరారయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులకు డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, బిఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు మంగళవారం అభ్యర్థులకు చండూరులో బి ఫారంలను అందజేశారు. కాంగ్రెస్, సిపిఐ పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి 4వ వార్డు కేటాయించారు. సిపిఐ అభ్యర్థికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బి ఫారం అందజేశారు. 6వ వార్డులో కోమిటి సత్యనారాయణ బిఆర్ ఎస్ నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా, బిజెపి బి ఫామ్ ఇవ్వటంతో 6వ వార్డులో బిఆర్‌ఎస్‌కు అభ్యర్థి లేకుండా పోయారు. నామినేషన్ దాఖలులో 83 మంది నామినేషన్ లు సమర్పించగా అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 44 మంది నామినేషన్ వేశారు. వార్డుల వారిగా అభ్యర్థుల వివరాలు:

1 వ వార్డు. కల్లేట్ల చంద్రకళ మారయ్య. (కాంగ్రెస్), తెలుకుంట్ల రాజకుమారి (బిఆర్‌ఎస్ ), దోటి చాందిని కిరణ్ (బిజేపి), గంట సత్తమ్మ (స్వతంత్ర), వడ్డేపల్లి సుస్మిత భాస్కర్ (స్వతంత్ర), 2వ వార్డు భూషిపాక వాసు(కాంగ్రెస్), అన్నేపర్తి శేఖర్ (బిఆర్‌ఎస్ ), అన్నేపర్తి యాదయ్య(బిజెపి), అన్నేపూరి పద్మ (బిఎస్‌పి), ఇరిగి మల్లేష్ (స్వతంత్ర), 3వ వార్డు. దోటి సుజాత వెంకటేష్ యాదవ్(కాంగ్రెస్), సామ సుజాత యాదవరెడ్డి(బిఆర్‌ఎస్), చేరుపల్లి కావ్య కృష్ణ (బిజేపి)పగిడిమర్రి యాదమ్మ యాదయ్య( స్వతంత్ర), 4వ వార్డు జెల్ల ధనమ్మ శ్రీనివాస్ యాదవ్(సిపిఐ), . ఇరిగి వెంకటమ్మ రామన్న(బిఆర్‌ఎస్ ), తడకమల్ల అశ్వినిశ్రీధర్(బిజెపి), నల్లగంటి శ్రీవాని మల్లేష్ (బిఎస్‌పి), 5వ వార్డు కాట్రోతు సుగుణ కళ్యాణ చక్రవర్తి(కాంగ్రెస్), కొన్‌రెడ్డి మధు (బిఆర్‌ఎస్ ), బిజిలి యాదయ్య(బిజెపి), 6వ వార్డు. కోడి శ్రీనివాసులు(కాంగ్రెస్), కోమిటి సత్యనారాయణ(బిజెపి), 7వ వార్డు కోడి సుష్మ వెంకన్న(కాంగ్రెస్), తాడిశెట్టి నందిని సంతోష్(బిఆర్‌ఎస్), రావిరాల చందన శ్రీ(బిజెపి), 8వ వార్డు. బూతరాజు దశరథ (కాంగ్రెస్), గండూరి జనార్దన్ (బిఆర్‌ఎస్), బోడ ఆంజనేయులు(బిజెపి ), బుషిపాక రాజేష్(డిఎస్‌పి), 9వ వార్డు. కలిమికొండ పారిజాత జనార్దన్(కాంగ్రెస్), గుంటి పద్మ వెంకటేశం(బిఆర్‌ఎస్), గంజి దుర్గ వెంకటేశం(బిజెపి), 10వ వార్డు కటకం రమేష్. (కాంగ్రెస్), కొత్తపాటి సతీష్(బిఆర్‌ఎస్), బూతరాజు శ్రీహరి (బిజెపి) .

## చండూరు బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు



**చండూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

డ్డచండూరు మున్సిపాలిటీ వార్డులవారిగా బిజెపి అభ్యర్థుల వివరాలు:

1వ వార్డు దోటి చాందిని కిరణ్, 2వ వార్డు అన్నెపర్తి యాదగిరి, 3వ వార్డు చెరిపల్లి కావ్య కృష్ణ, 4 వ వార్డు తడకమల్ల అశ్విని శ్రీధర్, 5వ వార్డు బిజిలి యాదయ్య, 6వ వార్డు కోమటి సత్యనారాయణ, 7వ వార్డు రావిరాల చందన శ్రీను, 8వ వార్డు బోడ ఆంజనేయులు, 9వ వార్డు గంజి దుర్గ వెంకటేశం, 10వ వార్డుభూతరాజు శ్రీహరి.

## బిఆర్ఎస్ బీఫాములను అందజేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



**చండూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

బిఆర్‌ఎస్‌పార్టీ చండూర్ మున్సిపాలిటీలో బిఆర్‌ఎస్ బీఫాములను మాజీ ఎమ్మెల్యే కూ సుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం అందజేశారు. 1వార్డు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్2వ వార్డు అన్నెపర్తి శేఖర్ 3వ వార్డు సామ సుజాత యాదవరెడ్డి, 4వవార్డు ఇరి గి వెంకటమ్మ రామన్న, 5వ వార్డు కొండ్రెడ్డి మధు, 7. తాడిశెట్టి నందిని సంతోష్, 8. గండూరి జనార్ధన్, 9వ వార్డు గుంటి పద్మ వెంకటేశం, 10వవార్డు కొత్తపాటి సతీష్‌లకు బిఫాంలను అందజేశారు. చండూరు మున్సిపాలిటీలో పది వార్డులకు 9 మందికి బీఫాములను ఇచ్చారు. ఆరో వార్డు అభ్యర్థిని నిలపలేకపోయారు.

## అభివృద్ధి చేస్తాను.. ఆశీర్వదించండి......



**చండూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 5వ వార్డు బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొండ్రెడ్డి మధు మంగళవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్‌ఎస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారం నిర్వహిస్తూ ,కారు గుర్తుపై ఓటు వేసి 5వ వార్డు బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బోయపల్లి అనంత రాజ్‌గౌడ్, నకరేకంటి లింగస్వామిగౌడ్, శీను తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి...



**చండూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 7వ వార్డులో టిఆర్‌ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తాడిశెట్టి నందిని సంతోష్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నుండి ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మంగళవారం పార్టీ బీఫామ్ తీసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, తేలుకుంట్ల జానయ్య, మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్‌రావు తాందారి రవి, బిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, తమకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు అభివృద్ధి మలుపు అంటూ ప్రచ్నార నిర్వహించారు.

## కౌన్సిలర్ అభ్యర్థులకు బిఫాం అందజేసిన డిసిసిబి మాజీ చైర్మన్



**చండూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బీఫాంలను డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి మంగళవారం కాంగ్రెస్‌పార్టీకౌన్సిలర్ అభ్యర్థులకు అందజేశారు. 1వ వార్డు కల్లెట్ల చంద్రకళ, మారయ్య, 2వ వార్డు బుషిపాక వాసు. 3 దోటి సుజాత వెంకటేశం యాదవ్ 4వ వార్డు సిపిఐ అభ్యర్థి జెల్ల ధనమ్మ శ్రీనివాస్, 5వవార్డు కాట్రోతు సుగుణ కళ్యాణ చక్రవర్తి, 6వ వార్డు. కోడి శ్రీనివాసులు. 7వ వార్డు కోడి సుష్మ వెంకన్న. 8వ వార్డు భూతరాజు దశరథ. 9వ వార్డు కలిమికొండ పారిజాత జనార్ధన్. 10వ వార్డు కటకం రమేష్‌లు బిఫాంలు తీసుకున్నారు.

### ఎన్నికలు సజావుగా జరుగుతావనే నమ్మకం లేదు : గొంగిడి

**రాజాపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికలు అప్రజా స్వామికంగా జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పోలీసులను ఎన్నికల అధికారులను కోరారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ ఎమ్మెల్యే దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని, అభ్యర్థులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ను కలిసి పరిస్థితులను వివరిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకుడు ఒకరు టిఆర్‌ఎస్ పార్టీ నాయకునితో ఫోన్లో మాట్లాడిన సంభాషణను బయటపెట్టాడు.

# మునుగోడు వార్త

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు నోటీసులు



**చింతపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవా**

ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించి గట్టుప్పల మండల ఎంపీడీవోకి, పంచాయతీ కార్యదర్శికి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా బుధవారం సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గట్టుప్పల మండల పంచాయతీ అధికారికి, గ్రామ పంచాయతీ కార్యదర్శికి వివిధ డిమాండ్లతో మరోసారి సమ్మె నోటీసులు ఇచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తోందని వారు విమర్శించారు. 2005లో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీన పరచడం, దాని స్థానంలో విబిజీ రాంజీ చట్టాన్ని తీసుకురావడం సరికాదన్నారు. అలాగే జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త లేబర్ కోడ్స్ వల్ల శ్రమజీవి మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, సమాన వేతనం, సెలవుల హక్కులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సమస్యలపై ఫిబ్రవరి 12న జరగనున్న సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు బాణావత్ సూరి నాయక్, భీమగాని యాదయ్య, కురుమూర్తి అంజమ్మ, కిన్నెర భారతమ్మ, దుబ్బాక నాగమ్మ, ఏర్పుల సత్తయ్య, కురుమతి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడ గ్రామంలో నూతన దిది రోడ్ల ప్రారంభం




**చింతపల్లి ఫిబ్రవరీ 03 ప్రభాతవా**

మర్రిగూడ మండలం శ్తివన్నగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఈరోజు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య, 9వ వార్డ్ మెంబర్ వూరిపక్క అనంత (కృష్ణ), వార్డ్ మెంబర్లు పూల సతీష్, మేడిపల్లి వెంకటయ్య పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు. నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీవాసులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బి ఆర్ ఎస్ అభ్యర్థులకు బీఫారాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీఫాంలను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి చిరుమర్తి లింగయ్య అందచేశారు. ఒకవట వార్డు అభ్యర్థిగా రుద్రవరం యాదయ్య, రెండవ వార్డు అభ్యర్థిగా షేక్ షబానా అజీమ్, మూడో వార్డు అభ్యర్థిగా శేపూరి జయమ్మ రవీందర్, నాలుగో వార్డు అభ్యర్థిగా నలావత్ కృష్ణ నాయక్, ఐదో వార్డు అభ్యర్థిగా చిర్రబోయిన సమత శ్రీకాంత్, ఆరో వార్డు అభ్యర్థిగా జడల సంతోషి ఆదిమల్లయ్య, ఏడో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల జ్యోతి లింగస్వామి, ఎనిమిదో వార్డు అభ్యర్థిగా కందాటి రమేష్ రెడ్డి, తొమ్మిదో వార్డు అభ్యర్థిగా ఆగు అశోక్ యాదవ్, పదో వార్డు అభ్యర్థిగా నిమ్మనగోటి



శ్రీనివాసులు, పదకొండో వార్డు అభ్యర్థిగా మారగోని తేజస్విని, పన్నెండో వార్డు అభ్యర్థిగా మెండే సుజాత సైదులు లకు బీఫాంలను ఆయన అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.




## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**పందెనపల్లి సర్పంచ్ కుంభం అనిల్ కుమార్‌రెడ్డి**



**కట్టంగూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త,** ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని పందెనపల్లి సర్పంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. ఈమేరకు గ్రామములో నర్సరీ, ఉపాధి హామీ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధిహామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మస్టర్లు, పని నాణ్యత, కూలీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండల దృష్ట్యా తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతలు పాటిస్తూ గిట్టుబాటు వేతనం పొందేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లను, మేట్లకు సూచించారు. నర్సరీల కొరకు బ్యాగులలో మట్టి ఫిల్లింగును సక్రమంగా చేపట్టాలని అన్నారు. చెరువుల పూడికతీత, కాలువల మరమ్మతులు, నర్సరీ, పశువుల పాక నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చేపట్టాల న్నారు. రానున్న వేసవి కాలం నేపథ్యంలో ఎండల కారణంగా ఉదయం పూట పనులు ముగించుకోవాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. కూలీలకు మంచినీరు, నీడ, ప్రథమ చికిత్స వసతులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పందెనపల్లి పంచాయతీ కార్యదర్శి శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాలకవర్గ సభ్యులు, కూలీలు పాల్గొన్నారు.

## బి ఫారాలు అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎమ్మెల్యే వేముల వీరేశం బి ఫారాలు అందజేశారు. స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 11 వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీఫారాలు అందజేసి ముందస్తు శుభా కాంక్షలు తెలియజేశారు. ఒకట వ వార్డు శివనేనిగూడెం పొత్తులో భాగంగా సిపిఎం పార్టీకి కేటాయించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, పార్టీ మండల పట్టణ, అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, చిన్న మల్లయ్య యాదవ్, వెలిమినేడు సింగిల్విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, జనగాం రవీందర్ గౌడ్ లతో పాటు వార్డు లలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమంత సే కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 03**

సుప్రసిద్ధ హరి హర క్షేత్రం గా వీరాజిల్లుతున్నటువంటి నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపాలపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ స్వామివారి సన్నిధిలో హోమములు బలిహరణం అనంతరం హనుమంత సేవ ఘనంగా నిర్వహించారు వాహనంపై కొలువు దీరినటువంటి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆంజనేయ స్వామి అభయం, వేణుగోపాలుని కరుణాకటాక్ష వీక్షణాలు అందరిపై తప్పక ప్రసరిల్లుతాయని ఆలయ అర్చకులు అన్నారు. వేదమంత్రోచరణలు సన్నాయి మేళాలతో భక్తజన సందోహ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభన సంతరించుకుంది. జనవరి 29 నుండి ప్రారంభమైన దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఆరవ తేదీన నిర్వహించు అభిషేకంతో ముగియ నున్నాయి. కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, ఆలయ కార్య నిర్వహణ అధికారి చిట్టెడి వెంకటరెడ్డి, యజ్ఞాచార్యులు ప్రతాపురం మత్స్యగిరి స్వామి, వెంకటాచార్యులు,హేమంత కుమారాచార్యులు, వెంకట పవనాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో హనుమంత సే కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 03 సుప్రసిద్ధ హరి హర క్షేత్రం గా వీరాజిల్లుతున్నటువంటి నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపాలపల్లి శ్రీశ్రీ వారిజాల వేణు గోపాలస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ స్వామివారి సన్నిధిలో హోమములు బలిహరణం



అనంతరం హనుమంత సేవ ఘనంగా నిర్వహించారు వాహనంపై కొలువుదీరినటు వంటి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయ పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆంజనేయ స్వామి అభయం, వేణుగోపాలుని కరుణాకటాక్ష వీక్షణాలు అందరిపై తప్పక ప్రసరిల్లుతాయని ఆలయ అర్చకులు అన్నారు. వేదమంత్రోచరణలు సన్నాయి మేళాలతో భక్తజన సందోహ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభన సంతరించుకుంది. జనవరి 29 నుండి ప్రారంభమైన దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఆరవ తేదీన నిర్వహించు అభిషేకంతో ముగియనున్నాయి. కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, ఆలయ కార్య నిర్వహణ అధికారి చిట్టెడి వెంకటరెడ్డి, యజ్ఞాచార్యులు ప్రతాపురం మత్స్యగిరి స్వామి, వెంకటాచార్యులు,హేమంత కుమారాచార్యులు, వెంకట పవనాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులకు బీఫారాలు అందజేసిన ఎన్నికల ఇంచార్జ్ బంధారపు లింగస్వామి

**చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ తరఫున చిట్యాల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బంధారపు లింగస్వామి, నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ లు బి ఫారాలు అందజేశారు. ఒకటో వార్డు అభ్యర్థిగా రుద్రవరం లింగస్వామి, రెండవ వార్డు అభ్యర్థిగా గుండాల పవిత్ర, మూడో వార్డు అభ్యర్థిగా పాల శ్రీలత, నాలుగో వార్డు అభ్యర్థిగా ఉంద్రాతి నాగరాజు, ఐదో వార్డు అభ్యర్థిగా ఈడుదల నర్సమ్మ, ఆరో వార్డు అభ్యర్థిగా గంజి గోవర్ధన్, ఏడో వార్డు పాల లక్షమామ్మ, ఎనిమిదో వార్డు అభ్యర్థిగా మాస శ్రీనివాస్, తొమ్మిదో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల శ్రీనివాస్, పదకొండో వార్డు అభ్యర్థిగా దుడ్డు భాగ్యమ్మ, సుంచు అశ్విని ల అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ వారికి బీఫాంలను అందజేశారు.

## సేవా కార్యక్రమాలతో లయన్స్ క్లబ్ ముందంజ : ఎర్ర శంభులింగారెడ్డి

**కట్టంగూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త,** ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, నిరుపేదలకు, రోగులకు, వైద్యం కోసం వచ్చే వారికి ఉచితంగా భోజనం పెట్టడం ఎంతో అభినందనీయ మని మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేత, లయన్స్ క్లబ్ జిఈటి కోఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి లు తెలిపారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చిక్కు అంజయ్య లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు,కోడలు చిక్కు బుచ్చిబాబు,పద్మలు ప్రభుత్వా సుపత్రిలో రోగులకు. సిబ్బందికి, వైద్య సేవల కోసం వచ్చేవారికి అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల దాతకు పుణ్యం లభిస్తుందన్నారు. అన్నదానాన్ని అన్ని దానాల కంటే గొప్పగా భావిస్తారని, ఎందుకంటే ఇది ఆకలిని తీర్చి, తక్షణ తృప్తిని ఇస్తుందని, ఆకలితో ఉన్న వ్యక్తికి అన్నం పెట్టడం అంటే సాక్షాత్తు దేవునికి సేవ చేయడంతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, కక్కిరేని నవీన్, ఆకవరపు బ్రహ్మాచారి, గోశిక ఉమాపతి, కడవేరు మల్లికార్జున్ , రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, చెరుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బి.ఎస్.పి నియోజకవర్గ అధ్యక్షునిగా గ్యార శేఖర్

**చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన గ్యార శేఖర్ ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవిశంకర్ నియామ కపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని, తన నియమాకానికి సహకరించిన పార్టీ నాయకులకు అనే కృతజ్ఞతలు తెలిపారు.



# 5 సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నానల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం

నా చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తా

48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి అధిక నిధులు తెస్తా..

ప్రతి పక్షాల మాయమాటలు నమ్మకండి..

వారికి ఓటు వేస్తే వృథానే

ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ ఫిబ్రవరి 03, ప్రభాత వార్త:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు. మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. మొదట చర్లపల్లి 15వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు, మర్రిగూడ 14 డివిజన్ అభ్యర్థి బొజ్జ శంకరయ్యకు మద్దతుగా చర్లపల్లి బొడ్రాయి చౌరస్తా వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం 12, 26, 27, 28, 29, 30 డివిజన్ లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్చితే జరిగే లబ్ధి,కార్పొరేటర్లు, కొత్త మేయర్ వస్తే జరిగే అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించారు.

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ ప్రసంగం..**

"5 సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదనీ, నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం అన్నారు. నల్లగొండ నే నా ఇల్లు...నల్లగొండ నే నా ప్రాణం...నల్లగొండ నే నా కుటుంబం.. నల్లగొండ నే నా జీవితమని, పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం" అని మంత్రి పేర్కొన్నారు.పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోనని, ప్రతి విద్యార్థిలో తన కొడుకును చూసుకుంటా. వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తానని చెప్పారు. అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంత ర్జాతీయ ప్రమాణాలతో నిర్మించానని, పట్టణం లోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన విద్యను అందించే మోడల్ స్కూల్స్ గా మారుస్తానని తెలిపారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని, నల్లగొండను హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.. 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని, అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని, 10 ఏళ్ల అధికారంలో ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండి పడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ..పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారికి ఓటు వేస్తే వృథానే అవుతుందని, నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల చదువుకు, వైద్యానికి, ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం చేయమని నా దృష్టికి తెచ్చే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కార్పొరేటర్లును గెలిపిస్తే..5 ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటానని మంత్రి భరోసా నిచ్చారు. తాను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ, అన్ని వర్గాల ప్రజలు తన వాళ్లే అని మంత్రి పునరుద్ఘాటించారు. కులం, మతం బేదం లేకుండా అభివృద్దే లక్ష్యంగా సాగుదామని, అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పాశం రాంరెడ్డి, మామిడి కార్తీక్, సట్టు నాగమణి శంకర్, గుండబోయిన పుష్పలత వెంకన్న, గులాబ్ మహమ్మద్ షఫిక్, అసిమా సుల్తాన్, మారగోని నవీన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్



**నల్లగొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 3** గంజాయి స్మగ్లర్ల దాష్టికానికి అసువులు బాసిన నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో సుభాష్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ జనవరి 23న గంజాయి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు నిజామాబాద్ శివారులోని మాధవ నగర్ వద్ద ఎక్సైజ్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు ఈ క్రమంలో ఎక్సైజ్ పోలీసులను చూసిన గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు పారిపోయేందుకు ప్రయత్నించగా దీంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య వారిని పట్టుకునే ప్రయత్నంలో గంజాయి ముఠా సభ్యుల తమ కారుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారని ఎనిమిది రోజులపాటు సౌమ్య ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధా లుగా ఆదుకోవాలి పోలీసులకే రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు .తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా సిటీ నుండి గ్రామాల వరకు గంజాయి డ్రగ్స్ విస్తరించిందని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆయన అన్నారు .రెండు నెలల క్రితం చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ ను తయారు చేస్తూ విదేశాలకు పంపిస్తున్న పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ గంజాయి పై స్పెషల్ వింగ్లను ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలి వెంటనే కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నాయకులు మాదాసు రావణ్, గద్దపాటి రఘువరన్, నాగయ్య, అశోక్, శివ,అదిల్, తరుణ్, కార్తీక్, వేణు, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ జి కళాశాల అధ్యాపకురాలు స్రవంతికి డాక్టరేట్

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 03, ప్రభాత వార్త:** నాగార్జున ప్రభుత్వ కళాశాల ఆంగ్ల విభాగంలో ఒప్పంద అధ్యాపకురాలు స్రవంతి మద్దెలకు రాజస్థాన్ కు చెందిన శ్రీ జగదీశ్ ప్రసాద్ జబర్మల్ తిబ్రేవాలా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. డా. అనూష్ శర్మ పర్యవేక్షణలో"ఎ క్రిటికల్ అనాలిసిస్ ఆఫ్ ఐడియాలాజీ అండ్ ఫెమినిజం ఇన్ ది వర్క్స్ ఆఫ్ సరోజినీ నాయుడు, అరుంధతి రాయ్, ప్రేమ్ చంద్ అండ్ యాష్పాల్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. డా. స్రవంతిని వైస్ ప్రిన్సిపాళ్లు డా. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణఅధికారి డా. ముని స్వామి, విద్యాత్మిక సమన్వయ కర్త బత్తిని నాగరాజు, ఆంగ్ల విభాగం అధ్యక్షులు డా. వై.వి.ఆర్. ప్రసన్న కుమార్, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, జంతుశాస్త్ర విభాగం అధ్యక్షులు డా. జ్యోత్స్న, అధ్యాపకులు డా. జి. భాగ్యలక్ష్మి, డా. ఎ. మల్లేశం, సరిత, వెంకట్, హరికృష్ణ, వేణు తదితరులు అభినందించారు.

నల్లగొండ వార్త

## రెండవ రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించిన మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి .రమేష్



**నల్గొండ .ప్రభాతవార్త. ఫిబ్రవరి 3** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 162 వార్డులు, 475 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,తదితరులు హాజరయ్యారు.

## చలో పార్లమెంట్ తరలిన శ్రేణులు




**నల్గొండ .ప్రభాతవార్త. ఫిబ్రవరి 3** ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 చలో పార్లమెంట్ కార్యక్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనుటకు నల్లగొండ జిల్లా నుండి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండలాల శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. డిమాండ్లు:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 1. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలి, 2. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి, 3. నెప్ 2020 రద్దు చేయాలి , 4. ఎస్టీటీలకు ఓటు హక్కు కనిపించాలి అనే ముఖ్యమైన డిమాండ్ల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా అనేక ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టోగా ఏర్పడి ఈ ధర్నాలు నిర్వహిస్తున్నాయి. నల్లగొండ జిల్లా నుంచి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో ఫిబ్రవరి 5న జంతర్ మంతర్ వద్దజరిగే ధర్నాని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాసా చారి పెరుమాళ్ళ వెంకటేశం ఒక ప్రకటనలో కోరారు.

## బిజెపికి బిగ్ షాక్

**చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో భారతీయ జనతా పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పార్టీ అభ్యర్థిగా మున్సిపల్ లోని పదో వార్డుకు పోటీ చేసిన పార్టీ జిల్లా నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ వ్యక్తిగత కారణాల వల్ల బిజెపి క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## భక్తిశ్రద్ధల మధ్య అష్టోత్తర శతఘటాభిషేకం

**పాతగుట్ట బ్రహ్మోత్సవాలకు ఘన ముగింపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పరిధిలోని పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఏటా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది విశేష భక్తి శ్రద్ధల నడుమ సాగాయి. గత ఆరు రోజులుగా వివిధ ఉత్సవాలు, విశేష పూజా కార్యక్రమాలతో కొనసాగిన బ్రహ్మోత్సవాలు మంగళవారం అష్టోత్తర శతఘటాభిషేకంతో అధికారికంగా ముగిశాయి.బ్రహ్మోత్సవాల చివరి రోజున ఆలయ గర్భగృహంలో 108 వెండి కలశాలను ప్రతిష్ఠించారు. ఆయా కలశాల్లో సుగంధ ద్రవ్యాలు, ఔషధాలు, వనమూలికలు, పండ్ల రసాలు, పంచగవ్యాలు తదితర పవిత్ర ద్రవ్యాలను నింపి పసుపు-కుంకుమలు, కొబ్బరికాయలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు, ఋత్విక్కులు పఠించిన పంచసూక్తాలు, పంచోపనిషత్తులు, దశశాంతులు వంటి వేదమంత్రోచ్చారణల నడుమ సుమారు మూడు గంటల పాటు స్వామి-అమ్మవార్లకు శతఘటాభిషేకం నిర్వహించారు.ప్రధాన కలశంతో మహాక్రతువుఅభిషేకానంతరం ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు ప్రధాన కలశంతో ఆలయాన్ని మూడుసార్లు ప్రదక్షిణ చేసి, స్వామివారికి మహాకలశాభిషేకం నిర్వహించడం విశేష ఆకర్షణగా నిలిచింది. అనంతరం స్వామి-అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ధరింపజేసి, వివిధ రకాల పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించారు. అష్టోత్తర నామాలతో నిర్వహించిన ప్రత్యేక పూజలతో ఉత్సవాలకు పరిపూర్ణత



లభించింది.బ్రహ్మోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాతగుట్టకు తరలివచ్చారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలైన్లలో వేచి నిలిచి, ఉత్సవ కార్యక్రమాలను తిలకించారు. ఆలయ పరిసరాలు భక్తుల నామస్మరణలు, వేదమంత్రోచ్చారణలతో మారుమ్రోగాయి.బ్రహ్మోత్సవాల నిర్వహణలో దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, ప్రసాద వితరణ, క్యూలైన్ నిర్వహణ, భద్రత చర్యలు సమర్థంగా అమలు చేశారు. ఉత్సవాల ముగింపు అనంతరం వేదపండితులు, ఋత్విక్కులకు దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈఓ భవానీ శంకర్, డీఈఓ దొర్భల్ భాస్కర శర్మ, అధికారులు తిరుపతి, మహేష్, సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, మాధవాచార్యులు, శ్రీనాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన ఆలయ సిబ్బంది, సేవాదళాలను దేవస్థానం అధికారులు అభినందించారు.

## యాదగిరిగుట్టలో బీర్ల ఐలయ్య దిష్టిబొమ్మ దగ్ధం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పదో వార్డు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉదయం రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. స్థానికులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ చర్యకు కారణంగా బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రలోభాలకు గురిచేసి విత్డ్రా చేయించారని వారు ఆరోపించారు.దిష్టిబొమ్మను రోడ్డు మధ్యలో మంటకు పెట్టిన సమయంలో, అక్కడి పోలీసు బలగాలు ఘటనను నియంత్రించడానికి ప్రయత్నించారు. ఉద్రిక్త కారణంగా కొంత సమయం రోడ్డుపై రాకపోకలు నిలిచాయి. స్థానికులు నినాదాలు చేస్తూ, బీర్ల ఐలయ్యను విమర్శించారు.ఈ ఘటనకు ప్రతిస్పందనగా బిఆర్ఎస్ నాయకులు స్థానిక ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో బీర్ల ఐలయ్యపై వ్యతిరేక నినాదాలు చేసి, అభ్యర్థి పట్ల మద్దతును వ్యక్తం చేశారు. నాయకులు ప్రజలను ధైర్యంగా నిలవమని, ఆందోళనల్లో చొరబడకుండా ఎన్నికల ప్రక్రియను గౌరవించాలని అభ్యర్థించారు.యాదగిరిగుట్ట ప్రాంతంలో మున్సిపల్ ఎన్నికలు క్రమంగా అత్యంత చురుకైన, ఘర్షణాత్మక ప్రచార మైదానంగా మారుతున్నాయి.



స్థానిక వర్గాల ఆందోళన, అభ్యర్థుల మధ్య టెన్షన్, పార్టీల మధ్య వీధి రాజకీయాలు ఈ పరిస్థితిని మరింత పెంచుతున్నాయి. కొన్ని వర్గాల ప్రకారం, స్థానిక ప్రజల నిరసనలో ప్రవేశపెట్టిన ప్రలోభాల సమస్య ప్రధాన కారణంగా ఉంది. జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రజల మధ్య ఉద్రిక్తతను తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. ఇంకా, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు సురక్షా ప్రణాళికలు రూపొందించారు.ప్రతిపక్ష అభ్యర్థులపై ప్రలోభాల కవాతుల కారణంగా ఉత్కంఠ ఎక్కువైందనివారు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తత ఇంకా కొనసాగుతుంది.

## పార్టీ అభ్యర్థులకు బీఫాంల ను అందజేసిన బీర్ల

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి 12 వార్డుల విజయం సాధించి, చైర్మన్ పదవిని ముఖ్యమంత్రి కానుకగా అందజేయాలని, పట్టణానికి అత్యధిక నిధులు తెచ్చుకుందామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం ప్రత్యేక కార్యక్రమంలో తెలిపారు.మంగళవారం, యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, బీర్ల ఐలయ్య కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫారమ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ దశలో అభ్యర్థులు చూపిన ఉత్సాహం, ప్రజల ఆశీర్వాదంతో తప్పనిసరిగా గెలుపును సాకారం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అంతేకాక, గెలుపు తర్వాత కూడా అదే ఉత్సాహంతో గెలుపు ధ్రువీకరణ పత్రాలను స్వీకరించాలని ఆయన ఆకాంక్ష తెలిపారు. బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా పేర్కొన్నారు,"ప్రజల సంక్షేమం,



పట్టణ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుంది. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో పట్టణాన్ని ముందుకు తీసుకెళ్దాం" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక పార్టీ కార్యకర్తల్లో , అభ్యర్థుల్లో ఉత్సాహం పెరిగి, ఎన్నికల ముందస్తు ప్రచారానికి మన్నికైన మద్దతు సృష్టించింది.

## లైంగిక వేధింపుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

లైంగిక వేధింపుల పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్.హమీద్ పాశ అన్నారు. మంగళవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలం హన్మాపురం ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడబ్ల్యుసి చైర్మన్, డా బండారు జయశ్రీ మాట్లాడుతూగుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంపొందించడం, చిన్నారులను లైంగిక వేధింపుల నుండి రక్షించడం చాలా కీలకమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు



సురక్షితమైన స్పర్శ,ప్రేమ,భయం,అసౌకర్యం, స్నేహం పేరుతో ఎవరైనా ఇబ్బంది పెడితే "వద్దు" అని గట్టిగా చెప్పి, వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేయడం వంటివి నేర్పించాలన్నారు. .పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల గారు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ దశరథ,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు లావణ్య,చింత ఉమ కోశాధికారి, స్వాతి,అనిత,నాగరాణి,ఉపాధ్యాయులు టి. బాలమణి,ఎస్.పద్మ శ్రీదేవి,రహీమున్నిసా,తదితరులు పాల్గొన్నారు

**భువనగిరి వార్త**

## పూర్వ విద్యార్థుల నూతన కమిటీ ఎన్నిక

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 2 ప్రభాత వార్త.**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో చదివిన 19 99 2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులకు సంఘం సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షునిగా పి జలంధర్ రెడ్డి అధ్యక్షుడిగా దేవి రెడ్డి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బొట్ల జ్యోతి పెదగాని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా లోడి రవి కుమార్ గౌడ్, కోశాధికారిగా బండారి గోవర్ధన్ మిర్యాల గణేష్ జాయింట్ కార్యదర్శిగా లోడ్ శ్రీలత పరుశురాం శ్రీనివాస్ మామిడి బాగా రెడ్డి సరిత జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆర్థికంగా వెనుకబడిన తోటి మిత్రులకు 60 వేల ఆర్థిక సాయం అందజేశారు

## ఎల్లమ్మ దేవాలయంలో సకం చేసిన పూజ చేసిన సర్పంచ్.

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 3 ప్రభాత వార్త.**

ఆత్మకూర్యం మండల కేంద్రంలో ఎల్లమ్మ గుడి దేవాలయంలో మంగళవారం నాడు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఇలవేల్పైన అమ్మవారికి సాకం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టిఆర్ఎస్ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం భువనగిరి మున్సిపల్ ఇన్చార్జి బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బిఫారాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ఖిల్లా పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా అభ్యర్థులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి నెరవేర్చకుండా చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3. ప్రభాతవార్త:.**

పట్టణంలోని మూడవ వార్డు పరిధిలో తాళ్లగడ్డ, షాబునగర్ తదితర శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికతో పనిచేస్తానని 3వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి బంటు పద్మలక్ష్మీ ్మనారాయణ అన్నారు. మంగళవారం ఆమె పార్టీ అభ్యర్థిని ఖరారు చేస్తూ పార్టీ జారీ చేసిన బీ ఫామ్ అందుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ రాజకీయ నేపథ్యంలో కుటుంబం నుండి వచ్చిన తాను 2007లో వార్డు కౌన్సిలర్ గా పనిచేసి ఇందిరమ్మ ఇండ్లతో పాటు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అర్హులైన వారందరికీ సామాజిక భద్రత పెన్షన్ లు ఇప్పించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి టికెట్ కేటాయించినందుకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ వార్డులో విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం తదితర



మౌలిక వసతులు కల్పనతో పాటు ప్రత్యేక కార్యాచరణతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నిస్వార్థమైన ప్రజాసేవకురాలిగా నన్ను అభిమానించి ఆదరించి ఆశీర్వదించి వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పనలో ప్రత్యేకమైన చర్యలు తీసుకొని వారి కి తన వంతు తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బంటు చిన్న, నాగరాజు, గఫూర్, సలీం,నజీర్, లింగంపల్లి శ్రీనివాస్, గోపి,ఎడవెల్లి శీను, బంటు సైదులు, దుండిగాల సైదులు, సాయి తదితరులున్నారు.

## పీహెచ్సీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని నల్గొండ జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని ఆలగడప పీ హెచ్ సీ ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల కు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి వారికి అవసరం అయిన ఆరోగ్య సేవలు అందించడం తో పాటు సేవా పథకాలు గురించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమం లోఆయన వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ దీప,



అలగడప వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిూద్, డి పీ వో విష్ణు, సీ హెచ్ ఓ మోతిలాల్, ప్రభాకర్, వాసుదేవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లే మా బలం... వార్డు అభివృద్దే మా ధ్యేయం

**మిర్యాలగూడ ఫిబ్రవరి 3 ప్రభాత వార్త:.**

పట్టణంలోని 6వ వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, ప్రజలందరి సహకారంతో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి అడావత్ అశోక్ ప్రియాంకనాయక్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ సతీమణి ప్రియాంక ఆమె మాట్లాడుతూ ప్రజాసేవస్ఫూర్తిగా ప్రజా సమస్యలపై అందరిని కలుపుకొని వారి భాగస్వామ్యతో వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వార్డులో అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానన్నారు. ఓటర్లే తమ బలమని వార్డు అభివృద్ధి తమ ధ్యే యమని ఓటర్లందరూ అభిమానించి ఆదరించి



ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ అంబటి వెంకటకృష్ణ, రాష్ట్ర నాయకులు హైమద్ ఖాన్ తోపాటు మోర జయ, ప్రతాపరెడ్డి, సలీమా బేగం,పూజ , కొత్త ఆంజనేయులు, రాములమ్మ,దొండ రేణుక,సైదమ్మ,కర్ర యేసు, కవిత, కృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3. ప్రభాతవార్త:.**



వార్డు సమగ్రాభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికతో కృషి చేస్తానని బారాస బలపరిచిన సిపిఎం 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మల్లు మధు లతవంశీరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ విద్యానగర్ కాలనీలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ నేపథ్యం కలిగిన తన కుటుంబం సహకారంతో ప్రజా వైద్యులు మల్లు గౌతమ్ రెడ్డి వైద్యులుగా ప్రజలకు అందిస్తున్న సేవల స్ఫూర్తితో తాను రాజకీయ రంగ ప్రవేశం చేశానని వార్డు ప్రజలతో తమకున్న సంబంధాలతో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వార్డుల్లోని విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థ మెరుగు,తదితర సమస్యల పరిష్కారం కొరకు అందరి సహకారంతో ప్రజా భాగస్వామ్యంతో పని చేస్తానన్నారు. వార్డు సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక విజన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలు తమపై చూపిస్తున్న ఆదరాభిమానాలు మరువలేనిదని బారాస నాయకులు కార్యకర్తలు సహకారంతో తను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, గంట శ్రవణ్ రెడ్డి, పోలే పోయిన వరలక్ష్మి ్మ, రమేష్,సైదులు తదితరులున్నారు.

## ప్రమాదంలో ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు గాయాలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త**

విధి నిర్వహణలో బారికేడ్లు తరలిస్తున్న ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మంగళవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష ్మయ్య తెలిపిన తెలిపిన వివరాలు ప్రకారం...కానిస్టేబుళ్లు మదార్, సురేష్ లు మిర్యాలగూడ ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్నారు. మండల పరిధిలోని గూడూరు శివారులో బుధవారం ముఖ్యమంత్రి బహిరంగసభ ఏర్పాట్లలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు ఐరన్ బారీ కేడ్లను ట్రాలీలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఎండి మజురుద్దీన్, సురేష్ లు బైక్ పై ట్రాలీని అనుసరిస్తూ నార్కెట్పల్లిఅద్దంకి రహదారి పై వెళ్తుండగా రవాణాశాఖ కార్యాలయ సమీపంలో తమిళనాడు కి చెందిన ఓ కంటైనర్ లారీ వీరి బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ మజురుద్దీన్ తలకు తీవ్ర గాయం కాగా మరో కానిస్టేబుల్ సురేష్ కి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటా హుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పోలీసులు ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదార్ ని నల్గొండ తరలించారు. ఈ మేరకు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై ఎం లక్ష ్మయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.







## సీఎం సభకు పటిష్ట భద్రత.. కలెక్టర్, ఎస్పీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

నేడు మిర్యాలగూడలో నిర్వహిస్తున్న సీఎం బహిరంగ సభ కు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు. సీఎం సభ ఏర్పాట్లను నల్గొండ కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు మంగళవారం స్వయంగా పరిశీలించారు. హేలిప్యాడ్, ప్రధాన వేదిక, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా చేసే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల స్థలం, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, తాగునీరు,బ్యారికేడింగ్, తదితరాలను పరిశీలించారు. సభ నిర్వహణకు అవసరం అయిన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించగా, ముఖ్యమంత్రి రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి ఎస్ పి రాజశేఖర్ రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పర్యటనకు పట్టిష్టమైన భద్రతా ఏర్పాట్లు.

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ మండలం గూడూరు శివారులో ఈనెల 4 నిర్వహించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం సభ జరిగే ప్రదేశాన్ని, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆయన సభ సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడంతో పాటు మొత్తం సభాస్థలి ప్రాంతాన్ని సెక్టార్లుగా గా విభజించి ఆయా సెక్టార్లకు డివిజనల్ పోలీస్ అధికారులు ఇన్చార్జిలుగా నియమించినట్లు తెలిపారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, విఐపి ల పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలను స్వయంగా పరిశీలించి భద్రత ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు నిర్మాణ కు ఇద్దరు అదనపు ఎస్పీలు పదిమంది డిఎస్పీలు 40 మంది సీఐలు 130 మంది ఎస్ఐలతో 1500 మంది పోలీసు బలగాలని బందోబస్తు నిర్వహణకు నియమించినట్లు తెలిపారు. ఎలిఫెంట్ నుంచి కాన్వాయ్ ద్వారా బహిరంగ సభ వేదికకు చేరుకునే వరకు బాధ్యతలు మరింత కట్టుదిట్టం చేసి రోడ్డు ఓపెనింగ్ పార్టీలు,రూఫ్ టాప్ సెంట్రీలు, పెట్రోలింగ్ టీములు, పికెటింగ్, ట్రాఫిక్ మళ్లింపు, బాంబ్!! డాగ్ స్క్వాడ్, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తువంటి ఏర్పాటుకు చేసినట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు, విఐపి లకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు కేటాయించి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేశా నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తుకు ప్రణాళికతో ట్రాఫిక్ డ్రైవర్స న్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆయనపలు సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన ప్రదేశంలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించే సమయంలో సంయమనం పాటిస్తూ , ట్రాఫిక్ డైవర్షన్ విధుల్లో ఉన్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలన్నారు. సభ శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించిన పోలీసు యంత్రంగా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంద న్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ బరిలో 54 మంది అభ్యర్థులు

### 28 నామినేషన్ల ఉపసంహరణ



**నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీలో 54 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు, నేరేడుచర్లలో 15 వార్డులకు గాను 82 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 28 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా 54 మంది బరిలో ఉన్నారు, ఒకటవ వార్డులో ధరావత్ శంకర్(కాంగ్రెస్), గుగులోతు రవీందర్ నాయక్ (బి ఆర్ ఎస్), రూపవత్ వెంకటేష్ (బిజెపి), రెండవ వార్డులో యాదవ లక్ష్మి (కాంగ్రెస్), పద్మపో రెడ్డి ( బి ఆర్ఎస్), చేపూరు కృష్ణవేణి (బిజెపి), సట్టు రమ్య (ఇండిపెండెంట్), మూడో వార్డు లో ఏమి రెడ్డి శంకర్ రెడ్డి ( బిజెపి) దొండపాటి అప్పి రెడ్డి (బి ఆర్ఎస్), బచ్చలకూరి ప్రకాష్ (కాంగ్రెస్), సయ్యద్ హుస్సేన్ (ఇండిపెండెంట్), నాలుగవ వార్డులో నాగండ్ల ఇందువదన (బి ఆర్ఎస్), షేక్ రహిమ (ఇండిపెండెంట్), రూపాని సైదమ్మ (బిజెపి), కొణతం మంజుల(కాంగ్రెస్), ఐదవ వార్డులో కదారి ఎల్లయ్య (బిజెపి), నల్లపంగా శ్రీనివాస్ ( కాంగ్రెస్), రెడ పంగునాగరాజు ( బి ఆర్ ఎస్), ఆరవ వార్డులో కొనతం నాగిరెడ్డి (బిజెపి), చిత్తలూరి సైదులు (బిఆర్ఎస్), నూకల సందీప్ రెడ్డి (కాంగ్రెస్), పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (ఇండిపెండెంట్), ఏడవ వార్డులో చింతమల్ల కోటేశ్వరమ్మ ( కాంగ్రెస్), వాసా జ్యోతి (బి ఆర్ఎస్), భువనగిరి నాగ మణి (బిజెపి), ఎనిమిదవ వార్డులో తాళ్ల లావణ్య ( కాంగ్రెస్), దేవి రెడ్డి జయమ్మ ( బిజెపి), దొండపాటి కాంతమ్మ ( బి ఆర్ఎస్), 9వ వార్డులో ఇంజమూరి శ్రీకాంత్ (కాంగ్రెస్), నకరికంటి సైదులు (బిజెపి), రాములు ఇంజమూరి (బి ఆర్ఎస్), పదవ వార్డులో అనసూయ నందిపాటి (బిజెపి), వింజమూరు వెంకటమ్మ ( బి ఆర్ఎస్), కొదమగుండ్ల సరిత (సిపిఎం), మచ్చ వాణి (కాంగ్రెస్), 11వ వార్డులో కాలం శైలజ (బిజెపి), మహమ్మద్ షాహిద్ ( బి ఆర్ఎస్), షేక్ మొగలాబి (కాంగ్రెస్), వేములూరి పావని (ఇండిపెండెంట్), 12వ వార్డు మహమ్మద్ అబ్దుల్ ఖలీం(కాంగ్రెస్), కొప్పు లక్ష్మీనారాయణ ( బిజెపి), తాళ్లూరి సాయి రామ్ (బి ఆర్ఎస్), 13వ వార్డులో చెన్నోజు సంజీవ చారి (ఇండిపెండెంట్), గుర్రం మార్కండేయ (బి ఆర్ఎస్), బొలిశెట్టి లక్ష్మయ్య (కాంగ్రెస్), ఉరిమల రామ్మూర్తి (బీజేపీ), షేక్ మదర్ (ఇండిపెండెంట్), 14 వ వార్డు లో అరూరి విజయలక్ష్మి (జనసేన), ఇంద్రజ కాలువ (బిజెపి), జ్యోతి వల్లంశట్ల (కాంగ్రెస్), తాడోజు పద్మ (సిపిఎం), 15వ వార్డులో కొణతం వెంకటరెడ్డి (కాంగ్రెస్), తాళ్ల నరేందర్ రెడ్డి (బిజెపి), నాగండ్ల శ్రీధర్ (బిఆర్ఎస్) లు పోటీలో ఉన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను సమన్వయంతో చేయాలి

### ఆర్.డి.ఓ. శ్రీనివాసులు



**మేళ్ళచెరువు ఫిబ్రవరి 3ప్రభాతవార్త** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవముల బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర ఏర్పాట్ల గురించి మంగళవారం ఆలయ ప్రాంగణములో అన్ని శాఖల అధికారులతో జరిగినసమావేశములో హుజూర్నగర్ ఆర్.డి.ఒ. శ్రీనివాసులు మాట్లాడుతూ మహాశివరాత్రి 5రోజుల తిరునాళ్ళ జాతర ఏర్పాట్లపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలని జాతరలో పాల్గొనే లక్షలాధిమంది భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని శ్రీస్వయంభూ శివలింగమును దర్శించు కునేందుకు అసౌకర్యము లేకుండా, ఇబ్బందులు లేకుండా సమర్థవంతమైన క్యూలైన్లు సరి ఆయిన ఏర్పాట్లు చేయాలని కోరారు. లైటింగ్ ప్రభలు, కళ్యాణమహోత్సవ ఏర్పాట్లు, ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎద్దుల పందేములు, కబడ్డీతోపాటు పలు ఆటలపోటీలు, అన్నప్రసాద వితరణ, త్రాగునీరు, నిరంతర విద్యుత్, పోలీస్బంధోబస్తు, పార్కింగ్, కంట్రోల్రూమ్, సి.సి.కెమెరాలు, పెద్ద యల్.ఇ.డి. టి.వీ.లు, అంబులెన్స్ సౌకర్యములు, బస్సుస్టాపులు, పరిశుభ్రత, ఆర్.టి.సి.సేవలు, ఆరోగ్య సేవలు, ఫైర్ ఇంజన్ ఏర్పాట్ల గురించి వివరంగా చర్చించి పలు ఆదేశాలు ఇచ్చారు. తిరునాళ్ళ జాతర కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేందుకు, విజయవంతం అయ్యేందుకు ప్రతిఒక్కరు భాద్యతగా పని చేయాలని, ప్రత్యేకశ్రద్ధచూపాలని కోరారు. ఈ సమావేశములో దేవాదాయ అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్, డి.యస్.పి. శ్రీనివాసరెడ్డి, సి.ఐ. చర మందరాజు, యస్.ఐ. పరమేశ్, తహశీల్దార్ నూకల రాజేంధ్రరెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్అలీ, సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, కారదర్శి మహ్మద్ అబుల్పరిద్, ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్య నిర్వహణాధి కారి నాగేళ్ళ శంభిరెడ్డి, వరగాని నాగరాజు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, వివిధ పరిశ్రమల అధి కారులు, అన్నిఆఖల అధికారులు, జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు,స్వానిక భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ అభ్యర్థులకు బీఫామ్స్ అందజేత

**నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల లో పోటీ చేస్తున్న టిఆర్ఎస్ అభ్యర్థులకు మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల ఇన్ చార్జి లు కంచర్ల కృష్ణారెడ్డి రేగట్టే మల్లికార్జున రెడ్డిలు బి ఫామ్స్ అందజేశారు, నేరేడుచర్లలో 15 వార్డులకు 14 వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థులు, ఎన్నికల పొత్తులో భాగంగా 14 వ వార్డు జనసేన అభ్యర్థి పోటీ చేస్తున్నారు, బి ఆర్ఎస్ అభ్యర్థులుమొదటి వార్డ్ గూగులోతు రవీందర్ నాయక్ ,రెండవ వార్డ్ పోరెడ్డి పద్మ మూడవ వార్డ్ దొండపాటి అప్పిరెడ్డి ,నాలుగవ వార్డ్ నాగండ్ల ఇందువదన ,ఐదవ వార్డ్ రెడపంగ నాగార్జున ,ఆరవ వార్డ్ చిత్తలూరి సైదులు ,ఏడవ వార్డ్ వాస జ్యోతి , ఎనిమిదవ వార్డ్ దొండపాటికాంతమ్మ, తొమ్మిదవ వార్డ్ ఇంజమూరీ రాములు ,పదవ వార్డ్ ఇంజనమూరి వెంకటమ్మ ,పదకొండవ వార్డ్ మహమ్మద్ షాహిన్ ,పన్నెండవ వార్డ్ తాళ్లూరి సాయి ,పదమూడవ వార్డ్ గుర్రం మార్కండేయ ,పదిహేనవ వార్డ్ నాగండ్ల శ్రీధర్ లకు బి ఫాన్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, మాజీ జడ్పిటిసి అన్నపరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు పాల్గొన్నారు



## సూర్యాపేట జిల్లాలో 58 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

### జిల్లాలో యూరియా కొరత లేదు ......

### ఈ నెలాఖరు వరకు రైతులకు సరిపోను యూరియా పంపిణీ.

### జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి



**నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** సూర్యాపేట జిల్లాకు 70 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ లక్ష్యం కాగా ఇప్పటివరకు 58 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి జి .శ్రీధర్ రెడ్డి వెల్లడించారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల లోని సహకార సంఘం లో యూరియా నిల్వలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెల వరకు జిల్లాకు అవసరమైన 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా విడతల వారీగా సరఫరా అవుతుందని తెలిపారు, అవసరమైన రైతులు జిల్లాలో ఎక్కడి నుండైనా యాప్ ద్వారా బుక్ చేసుకుని యూరియా పొందవచ్చని పేర్కొన్నారు, వరి పంట అధికంగా సాగు చేసే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి యూరియా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు, ఎలాంటి యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ కేంద్రంగా యూరియా సరఫరా అవుతుందని తెలిపారు, ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జావిద్, సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు




## శ్రీచెన్నకేశవస్వామికి వైభవంగా పుష్పాభిషేకం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 03 ప్రభాతవార్త**



మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా మంగళవారం స్వామివారికి, అమ్మవారికి పుష్పాభిషేకములు, కుంకుమార్చనలు, మంగళహారతులు, వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అనేక సాంస్క ృతిక కార్యక్రమాలు కన్నులపండువగా కొనసాగు తున్నాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివాసా చార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, కేశవాచార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మివెంకటాచారి, దేశబోయిన లక్ష్మీనారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కోర్టు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 3 ,ప్రభాతవార్త**

ఇటీవల హుజూర్ నగర్ కు మంజూరైన రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాల తాత్కాలిక నిర్మాణాల కొరకు 37 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులను మంగళవారం జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హుజూర్ నగర్ లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, రెండవ అదనపు జిల్లా జడ్జి న్యాయస్థానాలు కొనసాగుతూ ఉండగా రాబోయే రెండు కోర్టులతో హుజూర్ నగర్ లో కోర్టుల సంఖ్య ఆరుకు చేరనున్నది. కాగా కోర్టుల నిర్మాణానికి నిధులు మంజూరీ చేయడం పట్ల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఆర్డీవో శ్రీనివాసులు



**గరిడేపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** రీ సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆర్ ఓ ఆర్ యాక్ట్ (భూ భారతి)-2024 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని గానుగబండ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రీ-సర్వేతో భూ రికార్డులను పారదర్శకంగా సరి చేయడం ద్వారా రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. రీ-సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, దశల వారీగా అమలు చేస్తామని వెల్లడించారు. ముందుగా గ్రామ సరిహద్దుల నిర్ణయించి అనంతరం ప్రభుత్వ భూముల సర్వే, రైతుల పట్టా భూముల సర్వే చేపడతామని వివరించారు. రైతులు సహకరించి రి సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో గానుగుబండ సర్పంచి కడియాల పద్మ అప్పయ్య, కొండయ్య గూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి, సర్వే డివిజనల్ ఇన్స్పెక్టర్ వంశీ, తహసీల్దార్ స్రవంతి మండల సర్వేయర్ భాస్కర్, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, కృష్ణవేణి గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ,సంక్షేమం పథకాలే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాయి

**ఆలేరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :**

ప్రజా పాలనలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఇందిరా కాంగ్రెస్ భవనంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీఫాం లో మొదటి వార్డు చింతలపాణి సునీత, రెండు వ వార్డు వానరసి మరియమ్మ, మూడు వ సందుల సురేష్ గౌడ్, నాలుగు వ వార్డు గుత్తా శమంతా రెడ్డి, ఐదవ వార్డు చింతకింది మురళి, అరువ వ వార్డు అంగిడి ఆంజనేయులు, ఏడు వ వార్డు బీజాని బాలమణి, ఏనమిది వ వార్డు పాము అనిత,తొమిది వ వార్డు పాస్టం ఆంజనేయులు, పదవ వ వార్డు మల్లెల సరిత,పదకొండు వ వార్డు జుకంటి సంపత్,



పండేడు వ వార్డు జెట్టా నీరజ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆలేరు మున్సిపాలిటీని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని నిర్వీర్యం చేశారని, ప్రజా పాలనలో ఆర్ఓబి నిర్మాణ పనులు ముగింపు స్థాయికి చేరాయని, ఆలేరు మున్సిపాలిటీలో పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 180 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ను అందజేశామని, 5000 రేషన్ కార్డు అందజేశామని, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత పసుపు ప్రయాణం, పద్మశాలి నేతన్నలకు నేతన్న రుణమాఫీ చేసామని, మున్సిపాలిటీ ఓటర్లు చేయి గుర్తుకు ఓటు వేసి 12 కు 12 మున్సిపాలిటీ క్లీన్ షిప్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని, ఆలేరు మున్సిపాలిటీ సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభరాణి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ఎండీ సలీం,జెట్టా సిద్దులు, వట్టిపల్లి శ్రీనివాస్, సిద్దిరాజు, తాళ్లపల్లి మహేష్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**ఆలేరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపాలిటీలోని రెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన కిష్టపాటి పున్నారెడ్డి, ఎర్రం శ్రీకాంత్ రెడ్డి, కిష్టపాటి నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు సుమారు 50 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన పార్టీగా ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, ఇమ్మడి రామ్ రెడ్డి,



12వ వార్డు అభ్యర్థి ముర్తల సునీత రమణారెడ్డి, 8వ వార్డు పాషకంటి శ్రీనివాస్, మాదాని ఫిలిప్స్, కొలుపుల హరినాథ్, ఆడెపు బాలస్వామి, కర్రే అశోక్, ఎలుగల హరికృష్ణ, యాట విజయలక్ష్మి, జ్యోతి, బేతి రాములు, ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాసులు, నిర్మల, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ.



**ఆలేరు, జనవరి 3, ప్రభాతవార్త :**

రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం రోజున ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. 2వ వార్డు మోతే వెంకటమ్మ , పర్రె లక్ష్మి, 3వ వార్డు సీపీఎం పార్టీ అభ్యర్థి మోరిగాడి రమేష్ , 6వ వార్డు రాయపురం భాస్కర్, 9వ వార్డు సుక్క చంద్రయ్య, కొనపురం నాగరాజు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహ రించుకున్నారు. ఈ ఉపసంహరణల అనంతరం, మొత్తం 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ కృష్ణా రెడ్డి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ ఆఫీసర్లు వి. ఆంజనేయులు, ఎం. సత్యాంజనేయ ప్రసాద్, పి. అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఎం. తిరుపతి రెడ్డి, కే. ఉమా శంకర్, ఎస్. సత్తిరెడ్డి, సిహెచ్. ఉద య్ కుమార్, మున్సిపల్ మేనేజర్ బి. జగన్మోహన్ పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత

**రాజాపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రాజపేట టెంట్ హౌస్ అసోసియేషన్ సభ్యులు సాప రాజేష్ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబానికి 20,000 రూపాయలు ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. అసోసియేషన్ తరపున రాజేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సింలు, అబ్దుల్ అబిద్, బోద్దుల స్వామి, చాప శ్రీశైలం, గుర్రం బాబు, ఐరన్ రాజు, యూని యన్ సభ్యులు పాల్గొన్నారు

## నార్మల్ మదర్ డైరీ నుంచి ఆర్థిక సాయం

**రాజాపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

బేగంపేట గ్రామం లో తులీషా అశోక్ తాటి చెట్టు మీద నుండి పడి మరణించగా కుటుంబానికి మంగళవారం నార్మల్ మదర్ డైరీ తరుపున 10000 అందజేశారు. ఈ కార్యక్రమంలో చెర్మన్ నీల బిక్షపతి మేనేజర్ శేఖర్, సభ్యులు కరుణాకర్, అప్పరెడ్డి, బాలరాజు, రమేష్,,బాలయ్య, ఫాం డు నర్సింలు, రాంచంద్రం, నర్సింలు, కొండయ్య, గణేష్, భాస్కర్, వెంకటయ్య, సత్తయ్య, రాములు, బాలకృష్ణ, కృష్ణ పాల్గొన్నారు.

## సవాల్ గా మారిన మూగజీవాలపై పులి దాడి..



**రాజాపేట ప్రభాతవార్త**

యాదాద్రిభువనగిరి జిల్లాలోని మూడు మండలాలలో మూడు వారాల నుండి మూగజీవాలపై పులి దాడి ఫారెస్ట్ అధికారులకు సవాల్ గా మారింది. కంటిమీద కునుకు లేకుండా గాలింపు చర్యలు చేపడుతున్నప్పటికీ రైతులు ప్రజలు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాజాపేట మండలం, బసంతాపూరం గ్రామంలో లేగ దూడపై పెద్దపులి దాడిలో బసంతాపూరం గ్రామానికి చెందిన రైతు కట్కూరి రమేష్ కు చెందిన లేగ దూడగా గుర్తించారు. యాదగిరిగుట్ట, రాజాపేట, తుర్కపల్లి మండలాల్లో సంచరిస్తూన్న పెద్దపులి లేగ దూడలు, ఆవులపై దాడి చేస్తూ తప్పించుకు తిరుగుత్నుడగా, భయం భయంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్న రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మూగజీవాల ప్రాణాలు కోల్పోతున్నామంటున్న రైతులు సమస్యకు పరిష్కారం చేయాలన్నారు. మనుషులపై దాడి చేసే వరకు పెద్దపులిని పట్టుకోరా..? అంటూ ఫారెస్ట్ అధికారులపై ఆగ్రహం చెందుతున్నారు. పులి ని పట్టుకోవడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది అంటూ సోషల్ మీడియా లో ప్రభుత్వంపై ఆరోపణలు రైతులు ఆరోపణలు చేస్తున్నారు.

## వామ్మో పులి.... మరొక లేగ దూడ బలి

**రాజాపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మూడు వారాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం రైతులకు, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. తాజాగా బసంతపురం గ్రామానికి చెందిన కట్కూరి రమేష్ బాయి దగ్గర లేక దూడను పులి మెడ కొరికి రక్తం తాగి తినేసినది. యధావిధిగా రైతు బావి వద్ద లేక దూడను కట్టేసి వెళ్లగా మంగళవారం ఉదయం చూసేసరికి చనిపోయి ఉన్నట్లు పులి అడుగులు ఉన్నట్లు గుర్తించారు. లేగ దూడ మెడలు కొరికేసి రక్తం తాగి వెళ్లిపోయిందని, బావిలో దగ్గర రైతులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. లక్ష్మక్క పల్లిలో, రేణికుంట కోరే వీరయ్య, బోల్ల రాఘవరెడ్డి పొలం గట్లపంటి నడిచిన పాదముద్రలు రైతులు గుర్తించారు. పుప్పాల కిష్టయ్య ఆవు పాలు పితకడానికి వెళ్లగా బెదిరినట్లు చెప్పారు. సోమవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలంలో కొందరు రైతుల కంట పెద్దపులి కనబడడంతో భయాందోళనకు గురయ్యారు. అక్కడ నుంచి మళ్లీ యాదాద్రి జిల్లాలోకి పులి ఎంటర్ అయినదా? లేక ఇది వేరు? అది వేరు పులి? రెండు పులులు తిరుగుతూ ఉన్నాయా? అధికారులు తేల్చాల్సి ఉన్నది.





## సూపరిండెంట్ గా శ్రవణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**తుర్కపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త**




తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ గా ఎం శ్రవణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో గతంలో విధులు నిర్వహించిన సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆస్థానం కాళీ కావడంతో భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రవణ్ కుమార్ సూపరిండెంట్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు

## శ్రీనివాసపురం గ్రామంలో పులి కలకలం





**ఆలేరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో మంగళవారం ఉదయం పులి సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. శ్రీనివాసపురం గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ దడిగోని భావి వద్దకు పెద్ద పులి వచ్చినట్లు స్థానికులు గుర్తించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ ప్రజలు అప్రమత్తమై ఒకరినొకరు హెచ్చరించుకున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు పొలాల వైపు వెళ్లవద్దని సర్పంచ్ వడ్ల శోభన్ బాబు గ్రామస్తులకు సూచించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పులి సంచారం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## విద్యావంతురాలికి పట్టం కట్టండి



**ఆలేరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపాలిటీ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని మొదటి వార్డుకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కోమల్ల మోనిక హరీష్ ఎన్నికల బరిలో ఉన్నారు. విద్యావంతురాలైన తనకు ఆశీర్వాదం చేసి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. వార్డులో మోలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధం వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు కటకం మల్లేష్, పట్టణ సెక్రటరీ జెనరల్ సారాబ్ సంతోష్, గ్యాదపాక నాగరాజు, యూత్ అధ్యక్షులు వంశీ, మహిళా అధ్యక్షులు మొరిగాడి సుజాత, నీలపల్లి కవిత, బోట్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తుంగతుర్తి . ఫిబ్రవరి 3. ప్రభాత వాక్తాంగ్రెస్**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద ప్రజల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని బాపన్ భావి తండా సర్పంచ్ బి.కోజి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాపన్ బావి తండా గ్రామంలో గిరిజన మహిళకు సుమారు 100 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. అనంతరం గ్రామంలో గేదెలకు కోళ్లకు ఉచితంగా ప్రభుత్వ టీకాలను



వేయించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, ఉప సర్పంచ్ సాయిరాం, వి ఏ వోలు ఉమా, రజిత, వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్, నరేష్, రాము, గ్రామ గిరిజన మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## మోనం వీడాలి.. లేకుంటే రాజీనామా చేయాలి



**మోతె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త..**

.కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు తక్షణమే మోనం వీడాలని, లేకుంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.మంగళవారం మోతె మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బైరపంగు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కర్ల రాజేష్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణమని మందకృష్ణ మాదిగ ఆరోపించారు. చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకుని తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లే ఆయన మరణించారని తెలిపారు. ఇందుకు సంబంధించిన పక్కా సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని, ఏ విచారణ జరిగినా నిజాన్ని నిరూపిస్తామని చెప్పారు.ఈ ఘటనకు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ప్రధాన బాధ్యులని పేర్కొన్నారు. రూరల్ సీఐను సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు, ప్రధాన నిందితుడైన ఎస్సై సురేష్ రెడ్డిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఆయనను మంత్రి ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని ఆరోపించారు.గత ఎన్నికల్లో మాదిగలు భారీగా ఉత్తమ్ దంపతులకు మద్దతు ఇచ్చారని, కానీ మాదిగ యువకుడు పోలీసుల చేతిలో మరణిస్తే నిందితులను కాపాడటం మాదిగ జాతికి చేసిన అన్యాయమని అన్నారు. ఇప్పటివరకు లాకప్ డెత్ ఘటనపై ఉత్తమ్ దంపతులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ ఘటన లాకప్ డెత్ కాదని పోలీసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని, ఒకవేళ లాకప్ డెత్ అయితే బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర డీజీపీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని, లేదంటే సీబీఐ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు.కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న ఛలో సూర్యాపేట కార్యక్రమానికి పిలుపునిస్తూ, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ , సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ,బిజెపి అధ్యక్షుడు శంకర్ నాయక్,ఎమ్మార్పీఎస్ నాయకులు మారపంగు రామంజి మాదిగ, బుర్ర సునీల్ మాదిగ, యాతాకుల యల్లన్న, ఏపూరి రాజు మాదిగ, కిన్నెర రమేష్, కొండపల్లి ఆంజనేయులు, కుడుముల శ్రీను, బొడ్డు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ హాస్టళ్లను పరిశీలించిన సర్పంచ్

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**నూతనకల్.. ఫిబ్రవరి 03 ప్రభాతవార్త...**



ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టళ్లను పరిశీలించి మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత పై ఆరా తీశారు విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు హాస్టల్ వార్డెన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు హాస్టల్ నిర్వహణలో ఎలాంటి నిరక్ష ్యం వహించ రాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నూతనకల్ మండలంలో సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి పోటాపోటీ

**నూతనకల్.. ఫిబ్రవరి 03 ప్రభాత వార్త...**

నూతనకల్ మండలంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్ష పదవికి రాజకీయం వేడెక్కింది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సర్పంచులు తమ తమ అభ్యర్థులను బలపరుస్తూ పోటాపోటీగా రంగంలోకి దిగారు నూతనకల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఏడు కాంగ్రెస్ పార్టీ గెలవగా బక్క హేమల తండా. సోమ్లా తండా. తాళ్ల సింగారం. కొత్త తండా మిరియాల. బికుమల్ల. దిర్శన పల్లి. 7 బిఆర్ఎస్ పార్టీ గెలవగా. నూతనకల్. ఎడవెల్లి. ఎర్ర పహా. పెదనేమిల. మాచనపల్లి. లింగంపల్లి. అలుగునూరు గెలుపొందగా ఇందులో మూడు గ్రామ పంచాయతీలు క్రియాశీలకంగా మారాయి ఇందులో రెబల్ కాంగ్రెస్ సర్పంచ్ వెంకేపల్లి. ఇండిపెండెంట్ సర్పంచ్ టీ క్యా తండా. సిపిఎం సర్పంచ్ లు క్రియాశీలకంగా మారారు రెండు పార్టీల నాయకులు విస్తృతంగా చర్చలు జరుపుతూ మద్దతు సమీకరణలో నిమగ్నమయ్యారు సర్పంచ్ల ఫోరం అధ్యక్ష పదవి దక్కించుకోవడం ద్వారా మండల స్థాయిలో రాజకీయ పట్టు సాధించాలని లక్ష ్యంతో ఇరు పార్టీలు వ్యూహాలు, రచిస్తున్నాయి ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో రాజకీయ చర్చలు జోరుగా సాగుతున్నాయి అధ్యక్ష ఎన్నిక ఫలితం స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తుంగతుర్తి . ఫిబ్రవరి 3. ప్రభాత వార్త...**

తరగతి స్నేహితుడు ఏగురి కిరణ్ మాతృమూర్తి ఏగూరి వసంత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన దశదిన కార్యక్రమంలో 2010 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు పాల్గొని మృతులాలి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈదురి పరశురాములు,ఇరుగు సుధాకర్,తడకమళ్ళ రవికుమార్, జటాంగి మధు, ఎస్ కే యాకూబ్ పాషా, బొజ్జ సాయికిరణ్, బరపడి సునీల్, కొమ్ము కిరణ్ మద్దెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా బాట కార్యక్రమంతో గ్రామంలో సమస్యలు పరిష్కారం



**నూతనకల్... ఫిబ్రవరి 03 ప్రభాతవార్త.**

.. ప్రజా బాట కార్యక్రమం తో గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి లు అన్నారు మంగళవారం మండల పరిధిలోని పెద్ద నేమిలా గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించి గ్రామంలో శిథిలా వ్యవస్థలో ఉన్న స్తంభాలను లూస్ కనెక్షన్ ఉన్నటువంటి వైర్లను పరిశీలించి స్మశాన వాటికలో 11/33 కనెక్షన్ కొరకు విద్యుత్ సిబ్బందిని కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు గ్రామంలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చినట్లయితే పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరించి గ్రామాన్ని ప్రగతి పదంలో ఉంచుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్ల మల్ల నరేష్ వార్డు సభ్యులు కనకం చక్కని చిప్పలపల్లి రాంబాబు పురం శ్రావణ్ కుమార్ చింతమల్ల నగేష్ మొగులూరు సంధ్యారాణి గుర్రం అనసూయ బొల్కా సుమతి బోల్క చంద్రయ్య మల్లయ్య గ్రామ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మిషన్ పదో తరగతి పోస్టర్ ఆవిష్కరణ

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త)**



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి పోస్టర్‌ను సూర్యాపేట బ్రాంచ్ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బందెల భరత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల బహుమతులు ఇవ్వనుండగా, రాష్ట్ర స్థాయి టాపర్లకు రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, జిల్లా టాపర్లకు రూ.2 లక్షలు, అసెంబ్లీ టాపర్లకు రూ.1 లక్ష చొప్పున, 612 మండలాల టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ కుంభం సురేందర్, విజిట్ మేనేజర్ చీమ యుగంధర్, సేల్స్ ఆఫీసర్ గోళ్ళ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

**మోతె, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త**

..మండల పరిధిలోని రాంపురం తండ గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ కృష్ణవంశీ, ఈసీ శ్రీహరి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతి, కూలీల హాజరు, పనుల నాణ్యత, తదితర పరిశీలించారు. పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు



# సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించండి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త..**

చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఐ సంపూర్ణ మద్దతును ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం ప్రకటించారు. మంగళవారం చౌటుప్పల్లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో జరిగిన కాంగ్రెస్, సిపిఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎన్నికల అవగాహనలో భాగంగా సిపిఐ పార్టీకి ఒకటి కో ఆప్షన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులను ఇచ్చేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సుముఖంగా తన యొక్క అంగీకారాన్ని తెలిపారని, తద్వారా చౌటుప్పల్ మున్సిపాలిటీలో సిపిఐ కార్యకర్తలు సంపూర్ణంగా కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించి వారి గెలుపు కోసం



కృషి చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బురాజు గౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, ,కేతరాజు నర్సింహ బోయ మంకులు, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, టంగుటూరు రాములు,దాసరి కృష్ణ, దాసరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## తిరుమలగిరి మున్సిపాలిటీలో పార్టీలు రిజర్వేషన్ ఇలా

**తిరుమలగిరి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

.రిజర్వేషన్ల ప్రకారంకాంగ్రెస్ 4స్థానాల్లో ఓసీలకు, 5 స్థానాల్లో బిసీలకు, 1ఎస్టి, 3ఎస్సీలకు బీఆర్ఎస్ 2స్థానాల్లో ఓసీలకు 9స్థానాల్లో బిసీలకు, 1ఎస్టి, 3ఎస్సీలకు అవకాశం కల్పిం చారు. జనరల్స్థానాల్లో బీఆర్ఎస్ బీసీలకు అవకాశం కల్పించింది.

# నామినేషన్ల ఉపసంహారణలో అనూహ్య పరిణామాలు

### 17 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చింతల ఉమామహేశ్వరి సాయిలు ఎన్నిక ఏకగ్రీవం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త..**

మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026 లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం మంగళవారంతో ముగిసింది. నాటకీయ పరిణామాల మధ్య అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ఎత్తులకు పై ఎత్తులో భాగంగా 17వ వార్డులో చింతల ఉమామహేశ్వరి సాయిలు ఏకగ్రీవ ఎన్నికకు దారితీసింది. మున్సిపల్ పోరులో భాగంగా మొదటగా చింతల సాయిలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమరు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అదే పార్టీకి చెందిన పస్తం మల్లమ్మ గంగ రాములు తో నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయించారు. తనకు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్టు లభించదన్న నిరాశతో చింతల సాయిలు తన భార్య ఉమామహేశ్వర తో కలిసి టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో పాటు ఆ పార్టీ పక్షాన మరో నామినేషన్ దాఖలు చేశారు. ఇదంతా సవ్యంగా జరిగిన టిఆర్ఎస్ పార్టీ పరంగా చింతల ఉమామహేశ్వర సాయిలు తన ప్రచారానికి అని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. పార్టీ జారీ చేసే బీఫారాలను ఎన్నికల అధికారులకు సమర్పించే క్రమంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. వార్డులో మిగతా పార్టీలు, స్వతంత్రులుగా దాఖలు చేసిన నామినేషన్ పచాలను ఉపసంహరించుకోగా కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ పరంగా నామినేషన్ వేసిన చింతల ఉమామహేశ్వరి సాయిలును కాంగ్రెస్ పార్టీలోకి చేర్పించుకొని కాంగ్రెస్ పార్టీ నుంచి దాఖలు చేసిన పస్తం మల్లమ్మ గంగ రాములని నామినేషన్ ఉప సంహరణ చేయించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తో చింతల ఉమామహేశ్వరి సాయిలు ఎన్నిక ఏకగ్రీవానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన ప్రయోజనం లేకుండా పోయింది.

## హాలియా మున్సిపాలిటీలో బరిలో 40 మంది అభ్యర్థులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3:**

హాలియా మున్సిపాలిటీలో 105 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయగా చివరగా 65 మంది అభ్యర్థులు ఉపసంహరణ చేసుకోగా 40 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పదవ వార్డు పిల్లి చంద్రకళ ఆంజనేయులు ఒకరు మాత్రమే నామినేషన్ వేయడంతో ఆమె ఎన్నిక లాంచనమైంది. ఒకటో వార్డు నుంచి ఆరుగురు, రెండో వార్డు ఆరుగురు, మూడో వార్డు నలుగురు, నాలుగో వార్డు ముగ్గురు, ఐదో వార్డు నలుగురు, ఆరో వార్డు ముగ్గురు, ఏడవ వార్డు ముగ్గురు, ఎనిమిదో వార్డు ముగ్గురు, 9వ వార్డు ముగ్గురు, 11వ వార్డు ఇద్దరు, 12 వ వార్డు నుంచి ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపితోపాటు డీఎస్పీ, పి ఆర్ ఏ పి, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. నేటి నుంచి అభ్యర్థులు ప్రచారానికి సిద్ధం చేసుకుంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలి

### బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

:భువనగిరి మున్సిపల్ పరిధిలో బిజెపి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, కలిసికట్టుగా పనిచేసి ఖిల్లాపై బిజెపి జండా ఎగరవేయాలని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి మున్సిపల్ ఎన్నికల బరిలో పోటీ చేసి ప్రతి అభ్యర్థి వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలను గడప గడపకు వివరించాలని, ప్రతి వార్డులలో కార్యకర్తలు కలిసికట్టుగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ పై ఎగిరేది బిజెపి జెండా భారతీయ జనతా పార్టీ కార్యకర్త చైర్మన్ గెలుపొందాలని ఆ విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని అభ్యర్థులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర



నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, నర్సింగ్ రావు, సుర్వి శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, చందుపట్ల వెంకటేష్ , యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఇండ్ల సత్యలక్ష్మి ్ర, తిరుమలేష్, ఆకుతోట రాము, కుమార్ తదితరులు

## కాంగ్రెసులో చైర్మన్ అభ్యర్థి ఏకగ్రీవంపార్టీ శ్రేణుల్లో హర్షాధినికేతనాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



:యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ్లపల్లి వాణీ భరత్ గౌడ్ కౌన్సిలర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం ఈ పరిణామం చోటు చేసుకుంది.10వ వార్డుకు మొత్తం రెండు నామినేషన్లు దాఖలుకాగా, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆవుల మమత సాయి తన నామినేషన్‌ను అధికారికంగా ఉపసంహరించుకోవడంతో, కాంగ్రెస్ అభ్యర్థి వాణీ భరత్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. దీంతో ఎన్నికల అవసరం లేకుండానే కాంగ్రెస్ పార్టీ ఖాతాలో మరో వార్డు చేరింది.ఈ ఎన్నికకు మరింత రాజకీయ ప్రాధాన్యత లభిస్తున్నది. ఇప్పటికే యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా గుండ్లపల్లి వాణీ భరత్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అధికారికంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10వ వార్డు ఏకగ్రీవ ఫలితం కాంగ్రెస్ పార్టీకి బలాన్ని చేకూర్చినట్లైంది.యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచుకునే దిశగా ఈ పరిణామం కీలకంగా మారింది. ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణతో, స్థానిక రాజకీయ సమీకరణాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఏకగ్రీవ ఎన్నిక వెలువడిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకోగా, రాబోయే మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగుతుందన్న విశ్వాసం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**బీబీనగర్, జనవరి 3 ప్రభాతవార్త:**

మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న ఆలయాల్లో శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మండల తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తహసిల్దార్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి దేవాలయ కార్యనిర్వహణ అధికారి రుద్ర వెంకటేశం, సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఆలయ పూజారి శృంగారం శ్రీమన్నారాయణ, ఎస్సై విజయ, విద్యుత్ శాఖ అధికారులు యాదగిరి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుస్మిత, ఉపసర్పంచ్ చెవుల భవానీ కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, వార్డు సభ్యులు మునిగళ్ళ కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, మాజీ ధర్మకర్తలు కందాడి వెంకటరామిరెడ్డి, ఎలిమినేటి స్వామి రెడ్డి, చెవుల సత్తిరెడ్డి, టీజీ జస్వంత్ సింగ్, దండెం రవీందర్, నాయకులు బాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బాధని అంజనేయులు గౌడ్, చెవుల సురేందర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ రెడ్డి, మునిగళ్ళ సంజీవ, పచ్చిమట్ల బాలరాజు గౌడ్, ఆలయ సిబ్బంది భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థులు వీరే...

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11న జరిగే హుజూర్ నగర్ మున్సిపాలిటీ జరిగే 28 వార్డుల ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ఎట్టకేలకు ప్రకటించి నామినేషన్ల చివరి రోజైన మంగళవారం బీ ఫామ్ లు కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్య క్షులు గుడిపాటి నరసయ్య, స్థానిక నాయకులు వారికి అందజేశారు. మొదటి వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిని గా మోదా ల కామేశ్వరి, 2 వ వార్డ్ అభ్యర్థినిగా కోడి జ్యోతి, 3 వ వార్డు అభ్యర్థిని గా సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, 4 వ వార్డ్ అభ్యర్థిగా దొంతి రెడ్డి పద్మ, 5 వ వార్డ్ అభ్యర్థిని గా ఎరగాని సుష్మ, 7 వ వార్డు అభ్యర్థిగా వేముల నాగరాజు, 8 వ వార్డ్ అభ్యర్థినిగా కోలా ఉదయభాను, 9 వ వార్డు అభ్యర్థినిగా బొల్లెద్దు ధనమ్మ, 11 వార్డ్ అభ్యర్థిగా పులిచింతల వెంకటరెడ్డి, 12 వ వార్డ్ అభ్యర్థిగా రణపొంగు రవి, 13 వ వార్డు అభ్యర్థినిగా చిన్న పంగు స్వాతి, 14 వ వార్డ్ అభ్యర్థినిగా కోలపూడి జ్యోతి కుమారి, 15 వ వార్డ్ అభ్యర్థిగా తేజావత్ సైదులు నాయక్, 16 వ వార్డు అభ్యర్థినిగా కారింగుల విజయ, 18 వ వార్డు అభ్యర్థిగా జక్కుల మల్లయ్య, 19వ వార్డు అభ్యర్థిగా ఎండి అజీజ్ పాషా, 20వ వార్డు అభ్యర్థిగా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ లు బి ఫామ్ లు అందుకొని అధికార పార్టీ అభ్యర్థులుగా నిలిచారు. 21 వ వార్డు అభ్యర్థిగా తన్నీరు మల్లికార్జున్ రావు, 22వ వార్డు అభ్యర్థిగా అమర బోయిన ఊహ, 23 వ వార్డ్ అభ్యర్థిని గా అట్లూరి మంజుల, 24వ వార్డ్ అభ్యర్థిగా ఎడ్ల విజయ్ , 25 వ వార్డు అభ్యర్థిగా కోతి సంపత్ రెడ్డి, 26 వార్డ్ అభ్యర్థిని గా బెల్లంకొండ లలిత, 27వ వార్డు అభ్యర్థి గా తండు ప్రసాద్, 28వ వార్డు అభ్యర్థిగా నందిగామ శ్రీను లు బి ఫామ్ లు పొంది అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీ పొత్తుల్లో భాగంగా సిపిఎం పార్టీకి 6 వ వార్డు కేటాయించగా ఆ పార్టీ అభ్యర్థినిగా శీలం నాగమణి, అలాగే సిపిఐ కి కేటాయించిన రెండు వార్డులలో 10 వ వార్డు చే నగాని సైదులు, 17వ వార్డు గుండు తిరుపత మ్మ లు అభ్యర్థులుగా నిలిచారు. కాగా మూడు పార్టీలు ఎన్నికల్లో సమిష్టిగా కృషిచేసి మెజార్టీ కౌన్సిలర్ స్థానాలు సంపాదించి మున్సిపల్ చైర్మన్ పదవిని చేజిక్కించుకునేందుకు ఉమ్మడి కార్యాచరణతో ప్రచారం మొదలుపెట్టనున్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల బరిలో జనసేన అభ్యర్థులు

### పోటీలో రాష్ట్రీయ లోక్ దల్, ఆమ్ ఆద్మీ పార్టీలు

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో హుజూర్ నగర్ పురపాలక లో జనసేన, ఆమ్ ఆద్మీపార్టీ, రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీల అభ్యర్థులు బరి లో ఉన్నారు.మంగళవారం ఆయా పార్టీల ఇంచార్జుల నుంచి భీఫామ్ అందుకుని నామినేషన్ సెంటర్ లోని అధికారు లకు సమర్పించారు. పురపాలకలో 28 వార్డులుండగా 8 వార్డులలో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తు తో పోటీ లో ఉన్నారు . జనసేన పార్టీ నుంచి 5 వార్డు షేక్ నజీమా, 7 వార్డు ములకలపల్లి మట్టయ్య, 9వ వార్డు యేసమల్ల వెంకటేష్, 10 వ వార్డు చిలకరాజు సైదులు, 25 వ వార్డు షేక్ హుసన్మియా, 26వ వార్డు గాజులబోయిన మణి, 27వ వార్డ్ గాజులబోయిన సైదులు, 28వ వార్డు లక్ష్మల్ల రాజేష్ లు పోటీలో ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున 24 వ వార్డులో మారగాని సైదులు చీపురు గుర్తు తో బరిలో ఉన్నారు.రాష్ట్రీయ లోక్ దల్ పార్టీ తరుపున 21 వార్డులో సోమగాని నరేందర్,24 వార్డులో గునగంటి నాగరాజు ఫుట్ బాల్ గుర్తు తో బరిలో ఉన్నారు.పోటీలో ఉన్న జనసేన అభ్యర్థులకు మద్దతుగా పార్టీ తరుపున ప్రచారం చేయటానికి సినీ నటులు పాల్గొననున్నట్లు చెప్పారు.

## బూర్గుల తండాలో విద్యుత్ శాఖ ప్రజా పాలన

**నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం బూరుగుల తండా గ్రామంలో మంగళవారం సర్పంచ్ మాలోతు నాగు నాయక్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖా ప్రజా పాలన నిర్వహించారు , సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి కొన్ని సమస్యలను పరిష్కరించారు,మరికొన్ని సమస్యలు త్వరలో పరిష్కిస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ కడప సృజన నరసింహారెడ్డి విజయ్ కిష్టయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు


## మున్సిపాలిటీ పోరులో పోటీలో 111 మంది అభ్యర్థులు......

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త**

ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ 28 వార్డులలో పోటీ చేసేందుకు కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి,సిపిఐ, సిపిఎం పార్టీల నుంచి మొత్తం 293 మంది నామినేషన్ వేయగా చివరి రోజు మంగళవారం వరకు అందులో 182 మంది తమ నామినేషన్ల ను విత్ డ్రా చేసు కోగా అనం తరం 111 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. రాజకీయ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి సిపిఐ సిపిఎం, జనసేన తో పాటు కొంతమంది ఇండిపెండెంట్ అభ్యర్థులు మున్సిపల్ పోరులో నిలిచి తమ వంతు ప్రచారం నిర్వహిం చి ఎలాగైనా గెలిచేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. బుధవారం నుంచి పట్టణంలోని 28 వార్డులలో అన్ని పార్టీల, ఇండిపెండెంట్ అభ్యర్థుల జోరందుకోనుంది

## అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



ఈసందర్భంగా పార్టీలో చేరిన ఆనగంటి లింగస్వామి, కొత్త లింగస్వామి, కొత్త కుమార్ లకు ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుమడ్ల గ్రామాభివృద్ధికి చేస్తున్న అమిత్ రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**గరిడేపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి కోరారు. గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ, కె వి కె సంయుక్తంగా నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ప్రాజెక్ట్ లో భాగంగా కృషి సఖీలకు ప్రకృతి వ్యవసాయంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కింద జిల్లాలోని 15 క్లస్టర్లు నుంచి 30 కృషి సఖీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల నుంచి 30 మంది కృషి సఖీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవ సాయంపై ఐదు రోజుల శిక్షణలో ప్రతి కృషి సఖిలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం ప్రతి కృషి స ఖి తన పరిధిలో 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించే విధంగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. ఖుషి సఖీలు రైతులకు మార్గదర్శకులుగా ఉండి, రైతుల విజయ గాధలను డాక్యుమెంట్ చేయడం, ప్రకృతి వ్యవసాయ నమూనా ప్రదర్శనలు నిర్వహించడం, నూతన పరిజ్ఞానాన్ని రైతులకు అందించడం లాంటి బాధ్యతలను నిర్వహిస్తారని ఆయన వివరించారు. అనంతరం కె వి కె సీనియర్ శాస్త్రవేత్త, కె.వి.కె హెడ్ ఇన్చార్జ్ డి నరేష్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో విపరీతంగా వాడుతున్న రసాయన ఎరువులు, పురుగుమందుల తో నేల సారం దెబ్బతింటుందన్నారు. వీటిని మోతాదుకు మించి రైతులు ఉపయోగించడం వల్ల నేల గుల్ల బారిపోవడం, నీటి నిల్వ సామర్థం తగ్గిపోవడం, సూక్ష్మ జీవుల సంఖ్య తగ్గడం లాంటి సమస్యలు పెరుగుతాయని తెలిపారు. దీని నిర్దలో పెట్టుకుని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ఆయన కోరారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతు అవగాహన పెంచుకొని వ్యవసాయం సాగులో అవలంబించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన సూచించారు. వీటితోపాటు కృషి విజ్ఞాన కేంద్రం లో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, విస్తరణ కార్యకలాపాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆత్మ డిపిడి జి నివేదిత, వ్యవసాయ అధికారులు కే మల్లారెడ్డి, బి భువనేశ్వరి, కెవికె శాస్త్రవేత్తలు డి నరేష్, ఏ కిరణ్ తో పాటు 30 మంది కృషి సఖీలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**గరిడేపల్లి,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**



ఈ నెల 8వ తేదీన కోదాడ పట్టణంలోని ఆర్.ఎస్.వి ఫంక్షన్ హాల్ నందు విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం మాజీ అధ్యక్షులు ఉద్దోజు సూర్యనారాయణ చారి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం గరిడేపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివాహం కాని అమ్మాయిలు అబ్బాయిలు వారి యొక్క బయోడేటాలు గ్రూప్లో ఫార్వర్డ్ చేసినట్లయితే కంప్యూటర్లు అప్లోడ్ చేసి వారికి ఒక నంబరు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈనెల ఆరవ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు పరిచయ వేదిక నిర్వాహకులు సెల్ నెంబర్ 9948 194158 సంప్రదించాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని సూర్యాపేట జిల్లాలో ఉన్న విశ్వబ్రాహ్మణుల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మున్సిపల్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి .....

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పారేపల్లి

**నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** ఈనెల 11న జరుగనున్న నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు కోరారు, మంగళవారం నేరేడుచర్ల లో ఎస్.కె ఆఫీస్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న జరుగు మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల మున్సిపాలిటీలోని సిపిఎం అభ్యర్థులుగా 10వ వార్డు అభ్యర్థిగా కొదమగుండ్ల సరిత 14 వ వార్డు అభ్యర్థిగా తాడోజు పద్మ పోటీ చేస్తున్నారని వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు మిగతా 13 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీకి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని 13 వార్డులలో సిపిఎం బిఆర్ఎస్ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ ప్రచారంలో పాల్గొంటారని వారు అన్నారు ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నాగేష్ కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి సట్టు శ్రీను మొగిలిచర్ల రుద్రమ్మ కృష్ణవేణి గుర్రం ఏసు పాతూరి శ్రీనివాసరావు దోరేపల్లి వెంకటేశ్వర్లు షర్వు వెంకన్న కొండ వెంకన్న తాడోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు

### గుర్తులు కేటాయించిన ఎన్నికల అధికారులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో తుది అభ్యర్థుల జాబితా స్పష్టమైంది. ఎన్నికల అధికారులు గుర్తుల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయడంతో, ఇక ప్రచారానికి పూర్తిస్థాయిలో తెరలేచింది.జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 104 వార్డు స్థానాలకు మొత్తం 407మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మోత్కూర్ మున్సిపాలిటీలో 12 వార్డు స్థానాలకు 49 మంది ,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు స్థానాలకు గాను 39 మంది ,పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 13 మంది వార్డు స్థానాలకు గాను 40 మంది, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డు స్థానాల కుగాను 180 మంది, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు స్థానాలకు గాను40 మంది ,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డు స్థానాలకు గాను 59 మంది చొప్పున బరిలో ఉన్నారు .అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా గణనీయ సంఖ్యలో పోటీకి దిగడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఇదిలా ఉండగా, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లో ఇద్దరు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నాటకీయ పరిణామాల మధ్య జరిగిన ఈ పరిణామం, స్థానిక రాజకీయ సమీకరణాలకు అద్దం పడుతోంది.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహాలు బిఆర్ఎస్కు షాక్ ఇచ్చినట్లుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని కీలక వార్డుల్లో అభ్యర్థుల ఉపసంహరణ, మద్దతుల మార్పిడితో కాంగ్రెస్ బలం పెరిగినట్లు కనిపిస్తోంది. దీనిపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు” అంటూ ఆందోళనలకు దిగారు.అయితే అధికారికంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో, ప్రచారం మాత్రం ఇంకా ఊపందుకోలేదనే చెప్పాలి. అయినప్పటికీ, పార్టీల అంతర్గత సమావేశాలు, వ్యూహరచన, అభ్యర్థులతో సమన్వయం వంటి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. త్వరలోనే అగ్రనేతలు రంగంలోకి దిగే అవకాశం ఉండటంతో ప్రచారం మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.ఇప్పటికే అభ్యర్థులు ప్రచార సామాగ్రి,ఫ్లెక్సీలు, కరపత్రాలు, బ్యానర్లుసిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. సోషల్ మీడియా ప్రచారానికి కూడా ప్రణాళికలు రచిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలు, అభివృద్ధి నినాదాలతో పార్టీల మధ్య పోటీ మరింత తీవ్రతరం కానుంది.మొత్తానికి, నామినేషన్ల ఉపసంహరణతో స్పష్టత వచ్చిన ఈ మున్సిపల్ ఎన్నికలు, రానున్న రోజుల్లో యాదాద్రి జిల్లాలో రాజకీయంగా కీలక మలుపులు తిరుగుతాయన్న సంకేతాలను ఇస్తున్నాయి.

### ఏకగ్రీవాలు , రాజకీయ చర్చ.

.నాటకీయ పరిణామాల మధ్య యాదగిరిగుట్ట, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లో ఇద్దరు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. చివరి క్షణంలో ప్రత్యర్థి అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ఈ పరిణామం చోటు చేసుకుంది. దీనివెనుక తెర వెనుక ఒప్పందాలు జరిగాయనే ప్రచారం జోరుగా సాగుతోంది.

### కాంగ్రెస్ వ్యూహాలు , బిఆర్ఎస్కు షాక్.

.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహాలు బిఆర్ఎస్ను ఉలిక్కిపడేలా చేశాయి. కీలక వార్డుల్లో అభ్యర్థుల ఉపసంహరణ, మిత్రపక్షాలతో అవగాహన, అసంతృప్త నేతలను సమన్వయం చేసుకోవడం వంటి ఎత్తుగడలతో కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకున్నట్లు కనిపిస్తోంది.దీంతో బిఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆరోపిస్తున్నారు.

### బిఆర్ఎస్ ఆందోళనలు..

.బిఆర్ఎస్ శ్రేణులు కొన్ని మున్సిపాలిటీల్లో నిరసనలు చేపట్టాయి.ఒత్తిళ్లు, ప్రలోభాలతో అభ్యర్థులను తప్పించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే” అని పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### రంగంలోకి అగ్రనేతలు..

రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి అగ్రనేతలు జిల్లాలో పర్యటించే అవకాశం ఉండటంతో ప్రచారం మరింత వేడెక్కనుంది. ముఖ్యంగా పట్టణ సమస్యలు,తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధం ప్రధాన అజెండాగా మారనున్నాయి.

### ప్రచారానికి సిద్ధమవుతున్న అభ్యర్థులు.

..ఇప్పటికే అభ్యర్థులు ప్రచార సామాగ్రి సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలతో పాటు సోషల్ మీడియా ప్రచారానికి ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నారు. యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు డిజిటల్ ప్రచారంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.మొత్తానికి నామినేషన్ల ఉపసంహరణతో స్పష్టత వచ్చిన ఈ మున్సిపల్ ఎన్నికలు, యాదాద్రి జిల్లాలో అధికార,ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠాత్మక పోరుగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో రాజకీయ వేడి మరింత పెరగనుంది.

## ఎన్నికలు సజావుగా జరుగుతావనే నమ్మకం లేదు

**: గొంగిడి మహేందర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో..**

యాదగిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికలు అప్రజా స్వామికంగా జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచాలని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పోలీసులను ఎన్నికల అధికారులను కోరారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ ఎమ్మెల్యే దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని, అభ్యర్థులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ను కలిసి పరిస్థితులను వివరిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకుడు ఒకరు టిఆర్ఎస్ పార్టీ నాయకునితో ఫోన్లో మాట్లాడిన సంభాషణను బయటపెట్టాడు.



## ఎన్నికల నిర్వహణలో ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓల పాత్ర కీలకం

**ఎన్నికల నియమనిబంధనలపై సంపూర్ణ అవగాహన అవసరం**

**అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు (ఆర్.ఓలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏ.ఆర్.ఓలు) కీలకమైన పాత్ర పోషిస్తారని, ఎన్నికల నియమనిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మంగళవారం భువనగిరి మున్సిపాలిటీలో ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓలు) కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.పోలింగ్ మెటీరియల్పై ప్రత్యేక జాగ్రత్తలుడిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందించే పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ తదితర అంశాలను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ఏజెంట్ల సమక్షంలోనే కీలక ప్రక్రియలుఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, పోలింగ్కు సంబంధించిన ప్రక్రియలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల పట్ల ఆర్.ఓలు తమ బృందంలోని ఎన్నికల సిబ్బందికి నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.టీ-పోల్ యాప్లో పోలింగ్ శాతం అప్లోడ్ చేయాలిప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని టీ-పోల్ యాప్లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో అధికారులు పాల్గొనడంఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నేడు మిర్యాలగూడ కి సీఎం రేవంత్ రెడ్డి రాక

**బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే లు బీ ఎల్ ఆర్, వంశీ కృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం మిర్యాలగూడ పట్టణానికి రానున్నారు. ఈ నెల 11న రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు కార్పొరేషన్లకు జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ చేపట్టిన ప్రచారాన్ని మిర్యాలగూడ నుంచి ఆయన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో 20 ఎకరాల్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తుండగా, మంగళవారం బహిరంగ సభ ఏర్పాట్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్, అచ్చం పేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పర్యవేక్షి ంచారు. సీ ఎం రేవంత్ రెడ్డి మొదటి సారి మిర్యాలగూడ కు వస్తుండడం పట్ల బారీ స్థాయిలో జన సమీకరణకు కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి రావాలని ఎమ్మెల్యే కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**బీబీనగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

గ్రామ పాలన అధికారుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాయకులు రాజా రంగారావు, జిల్లా కోశాధికారి బానోతు సురేష్, ఉపాధ్యక్షులు రమేష్ జిల్లా నాయకులు రమేష్, మాధవరెడ్డి, శ్యామలత,ప్రకాష్ ,మల్లేష్ బీబీనగర్ అధ్యక్ష కార్యదర్శులు గజం సత్తయ్య,చక్రపాణి, యాదగిరి గుట్ట మండల అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఫోన్ తో నామినేషన్ ఉపసంహార16వ వార్డ్ నామినేషన్ల ఉపసంహరణలో కీలక రాజకీయ పరిణామం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు 16వ వార్డ్ అభ్యర్థి మిర్యాల శ్రీనివాస్ కు టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఫోన్ చేశారు . దీంతో భువనగిరి పట్టణ కేంద్రంలోని 16 వార్డు నామినేషన్ల వ్యవహారంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నేరుగా ఫోన్ ద్వారా మిర్యాల శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి హామీలు ఇచ్చారు. ఈ ఫోన్ సంభాషణలో, తారకరామారావు మిర్యాల శ్రీనివాస్ కు భవిష్యత్తులో మంచి పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.అయితే, ఇలాంటి హామీ ఇవ్వబడిన నేపథ్యంతో, మిర్యాల శ్రీనివాస్ తమ నామినేషన్ను ఉపసంహరించుకోవడానికి కె టి రామారావు సూచన మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉపసంహరణతో స్థానిక రాజకీయ వాతావరణంలో బీఆర్ ఎస్ పార్టీ స్థితిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నట్లు అంచనా వేస్తున్నారు.

# రెండవ చైర్‌పర్సన్ పీఠం ఎవరిది..?

**ఆలేరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన ఆలేరు పట్టణంలో రెండవ మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ఎవరిని వరించనుందన్నది .ప్రస్తుతం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. 2018లో మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పాటున ఆలేరు, 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు 17 వేల మంది జనాభా కలిగిన పట్టణం.ఆలేరు మున్సిపాలిటీని 12 వార్డులుగా విభజించి 2019లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, బీఆర్ఎస్ పార్టీ 9 వార్డులు, కాంగ్రెస్ పార్టీ 1, బీజేపీ పార్టీ 1, ఒక ఇండిపెండెంట్ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకోగా, తొలి మున్సిపల్ చైర్మన్‌గా వస్పరి శంకరయ్య నియమితులయ్యారు. ఐదేళ్ల కాలపరిమితి పూర్తైన తర్వాత సుమారు ఒక సంవత్సరం పాటు ఆలేరు మున్సిపాలిటీ పరిపాలన అధికారుల ఆధీనంలో కొనసాగింది. ఈ క్రమంలో ఇటీవల ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సాయి గూడెం గ్రామాన్ని వేరు చేసి, సుమారు వెయ్యి మంది జనాభాతో ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని, 13,632 జనాభాను ప్రాతిపదికగా తీసుకొని ఆలేరు మున్సిపాలిటీని మళ్లీ 12 వార్డులుగా విభజించారు. వార్డుల వారీగా ఓటర్ల




వివరాలు ఇలా ఉన్నాయి: 1వ వార్డు – పురుషులు 579, మహిళలు 637, మొత్తం 1216 ఓట్లు 2వ వార్డు – పురుషులు 478, మహిళలు 486, మొత్తం 964 ఓట్లు 3వ వార్డు – పురుషులు 600, మహిళలు 620, మొత్తం 1220 ఓట్లు 4వ వార్డు – పురుషులు 572, మహిళలు 526, మొత్తం 1098 ఓట్లు 5వ వార్డు – పురుషులు 551, మహిళలు 602, మొత్తం 1153 ఓట్లు 6వ వార్డు – పురుషులు 618, మహిళలు 611, మొత్తం 1230 ఓట్లు 7వ వార్డు – పురుషులు 535, మహిళలు 566, మొత్తం 1101 ఓట్లు 8వ వార్డు – పురుషులు 526, మహిళలు 583, మొత్తం 1109 ఓట్లు 9వ వార్డు – పురుషులు 593, మహిళలు 580, మొత్తం 1173 ఓట్లు 10వ వార్డు – పురుషులు 543, మహిళలు 608, మొత్తం 1151 ఓట్లు 11వ వార్డు – పురుషులు 606, మహిళలు 626, మొత్తం 1232 ఓట్లు 12వ వార్డు – పురుషులు 470, మహిళలు 515, మొత్తం 985 ఓట్లు తెలంగాణ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో, ఈసారి చైర్‌పర్సన్ పీఠాన్ని ఎవరు దక్కించుకుంటారో చూడాలి.

## ప్రజలు అప్రమత్తతతో మూగజీవాలను కాపాడుకోవాలి...



**. రాజాపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

పులి సంచరిస్తున్న వేళ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి మూగజీవాలను కాపాడుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మండలంలోని బసంతపురం గ్రామంలో పెద్ద పులి లేగ దూడను చంపిన స్థలాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం, తుర్కపల్లి మండలం, రాజాపేట మండలం తదితర గ్రామాలలో లేగ దూడలను చంపడం దృష్ట్యా ఫారెస్ట్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారన్నారు. అదిలాబాద్ జిల్లా నుంచి అనిమల్ ట్రాకర్స్ అత్యధిక టెక్నాలజీని వాడుతూ థర్మల్ డ్రోన్స్ ద్వారా రాత్రిపూట ఎక్కడ సంచరిస్తున్నదో సమాచారం సేకరించడం జరుగుతున్నదన్నారు. సిద్దిపేట వైపు వెళ్లిన పులి మళ్లీ తిరిగి యాదాద్రి జిల్లాలోకి రావడం జరిగిందన్నారు. రైతులందరూ జట్టు జట్టుగా బావుల వద్దకు వెళ్లాలని సాయంత్రం ఐదు లోపు,ఉదయం 8 తర్వాత మాత్రమే వ్యవసాయబావుల వద్దకు వెళ్లాలన్నారు. పులి అడవిలోకి వెళ్లే వరకు రైతులు మూగ జీవాలను కాపాడుకోవడానికి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రైతులు రాత్రి వేళలో వ్యవసాయ బావుల వద్ద పశువులను కట్టి వేయవద్దని ఇంటి దగ్గరికి తెచ్చుకోవాలని సూచించారు. జిల్లా ఫారెస్ట్ అధికారులు, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసులు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజలను యువకులను అప్రమత్తం చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా ఫారెస్ట్ అధికారి సుధాకర్‌రెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్లకు రూ.30 వేల జరిమానా

**రాజాపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

రాజాపేట మండలం రఘునాథపురం వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్ల పై పోలీసులు కేసు నమోదు చేయగా తహసిల్దార్ వల్లపు ప్రదీప్ 5000 రూపాయల చొప్పున 30 వేల రూపాయల జరిమానా విధించారు

## నేడు 16 ట్రాక్టర్ల ఇసుక వేలం

**రాజాపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక నో బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ వల్లపు ప్రదీప్ ఆధ్వర్యంలో వేలం వేనున్నట్లు ఆర్ ఐ పల్లెపాటి నరసింహులు తెలిపారు. ఉదయం 11:30 నిమిషములకు వేలంపాట ప్రారంభం అవుతుందని, పాటలో పాల్గొనేవారు 5000 రూపాయల డిపాజిట్ చెల్లించాలని, దక్కించుకున్న వారు వెంటనే డబ్బులు చెల్లించి ఇసుకను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు.

## అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేస్తా

**ఆలేరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీ మొదటి వార్డులో అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేస్తానని బీజేపీ వార్డు అభ్యర్థి కమిటీకారి జ్యోతి కృష్ణ తెలిపారు.



మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపించేందుకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అవసరమైన పనులను పూర్తి చేసి, నిజాయితీతో సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే బీజేపీ బలపరిచిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అవినీతి రహితంగా దేశం అభివృద్ధి చెందుతున్న తీరును గుర్తుచేస్తూ, బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి



**తుర్కపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ జేరుపోతుల కర్ణాకర్ ఆర్ డబ్ల్యు ఎస్ అనంత్ రెడ్డిని కోరారు. మంగళవారం దత్తాయపల్లి గ్రామంలో మంచినీటి సరఫరా ప్రణాళిక రూపొందించడం కోసం గ్రామానికి వచ్చిన ఏఈకి ఓవర్ హెడ్ ట్యాంకులను చూపించి గ్రామ నీటి సమస్యపై వివరించారు .త్వరలో వచ్చే వేసవిలో గ్రామంలో మంచినీటి సరఫరా ప్రణాళిక పొందించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా బాలకృష్ణ ,వార్డు సభ్యులు గుంటి రాజు, కారోబర్ ఎరుకల స్వామి పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ



**తుర్కపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్ కు చెందిన జాతీయ సేవా పథకం వాలంటీర్ల ఆధ్వర్యంలో గ్రామ వికాస్ ప్రత్యేకత ఏడు రోజుల శిక్షణలో భాగంగా 5వ రోజు మంగళవారం ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వము, ఆటల పోటీలను నిర్వహించారు .గెలుపొందిన విద్యార్థులకు చివరి రోజు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీ రాంరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సత్యం, వార్డు సభ్యులు మన్నే మహేష్ ,ఎయ్యాముల కనకరాజు, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువత, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలెంటైర్స్ ,పాల్గొన్నారు

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ఆకాంక్షించారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం తనకు ఎప్పుడు ఆనందాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతరాజు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన అధికారులు



**తుర్కపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తీవ్రంగా ఉన్న లో వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఏ ఈ బిక్షపతి ఆదేశాల మేరకు లైన్మెన్ నర్సింలు, అసిస్టెంట్ లైన్మెన్ ఆంజనేయులు, జంగయ్యలు వెంటనే ఫీల్డ్ లోకి వెళ్లి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట బాబు, కొత్తింటి సురేష్, పంచద్దుల సాయి, దుబ్బాసి శ్రీను పాల్గొన్నారు